మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శుక్రవారం 11 ఏప్రిల్ 2025 పేజీలు 8

# నేటి నుంచి సలేశ్వరం జాతర

## భక్తులకు ఇబ్బంది కలగకుండా పకడ్బందిగా ఏర్పాట్లు



**లింగాల, మేజర్‌న్యూస్:** దట్టమైన నల్లమల అడవులలో జన సంచారం లేని లోతట్టు కొండలలో సంవత్సరంలో మూడు రోజులు మాత్రమే జనంతో కిటకిటలాడే సలేశ్వరం లింగమయ్య బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. లింగాల మండలంలోని అప్పాపూర్ చెంచు పెంట పరిధిలోని అడవులలో ప్రకృతి సోయగాల మధ్య వెలిసిన సలేశ్వరం లింగమయ్య స్వామిని దర్శించుకునేందుకు భక్తులు లక్షల సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వివిధ శాఖల అధికారులు చెంచు గిరిజన పెద్దలను సమన్వయ పర్చుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులుగా కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ ఉత్సవాలలో పాల్గొనేందుకు వివిధ వాహనాలలో భక్తులు వస్తారు కాబట్టీ రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా





అధికారులు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నారు. వాహనాలను పుల్లయ్యపల్లి వద్ద పార్కింగ్ చేసి ఆటోలలో రాంపురం వరకు వెళ్లేందుకు ఏర్పాటు చేశారు. అడవికి ముప్పు వాటిల్లకుండా, వన్యప్రాణులకు ప్రాణ నష్టం కలగకుండా అటవీ శాఖ అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతూ భక్తులకు పలు సూచనలు చేస్తూ ప్రచార సామాగ్రి ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. సలేశ్వరంలో ప్రధానంగా చైత్ర పౌర్ణమి రోజు అత్యధికంగా భక్తులు వచ్చే అవకాశాలు ఉన్నందున అందుకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ సలేశ్వరం జాతర కోసం స్థానిక చెంచు పంటలలోని చెంచులు ఏర్పాటు చేశారు. ఇరుకైన లోయల్లో నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అన్ని భద్రతా ఏర్పాటు చేశారు. స్వామివారికి ఎదురుగా 300 అడుగుల ఎత్తు నుంచి కిందికి పారే జలపాతం వద్దకు ఎవరు వెళ్లకుండా కంచ ఏర్పాట్లను చేస్తున్నారు. జలపాతం వల్ల ఏర్పడిన గుండంలోనే భక్తులు స్నానం ఆచరించే విధంగా నిర్వాహకులు చర్యలు తీసుకున్నారు. చెంచులే ప్రధాన పూజారులుగా సాగే ఈ జాతరలో వచ్చే ఆదాయాన్ని చెంచుల సంక్షేమానికి వినియోగిస్తారు. నాగర్ కర్నూల్, అచ్చంపేట డిపోలతో పాటు వివిధ ఆర్టీసీ డిపోల నుంచి అచ్చంపేట నుంచి ఫరహాబాద్ చెక్ పోస్ట్ మీదుగా పుల్లయ్య పల్లి వరకు వెళ్ళినందుకు ఆర్టిసి బస్సులను ఏర్పాటు చేశారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర ,తమిళనాడు రాష్ట్రాల నుంచి సలేశ్వరానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారు. ప్రతి ఏటా జాతర చెంచులకు పెద్ద పండుగగా సాగుతుంది. అన్ని చెంచు పెంటలకు బంధువులు మిత్రులు రావడంతో చెంచు పెంటలలో పండుగ వాతావరణం నెలకొంది. నాగర్ కర్నూల్, కొల్లాపూర్ ప్రాంతాలను చెందిన యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు అన్నదానం, త్రాగునీటి, అంబలి కేంద్రాలను ప్రభుత్వ పరంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. లింగాలలో శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం నిర్వహించే విమాన రథోత్సవాన్ని తిలకించి కాలినడకన అప్పాయి పల్లి మార్గం నుంచి గిరిజగుండాల వరకు వాహనాలలో వెళ్లి అక్కడ నుంచి సుమారు ఎనిమిది కిలోమీటర్లు కాలినడకన అడవి మార్గం గుండా సలేశ్వరానికి తరలి వెళ్ళనుండడంతో శ్రీ కోదండ రామస్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు పూజారి భాస్కర్ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు.

# దేశాభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలు

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** దేశాభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలు అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్‌నగర్ నియోజకవర్గపరిధిలోని హన్వాడ మండలం టంకర, వేపూర్ గ్రామాల్లో %వీ+చీ=జు+ూ% ఎంజిఎన్ఆర్ ఈజిఎ పథకం క్రింద 44.50 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్ ను ఎంపి డికె అరుణ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామానికి రోడ్లు, రవాణా, కమ్యునికేషన్, ఆరోగ్య సదుపాయాలు, విద్యాసంస్థలు, విద్యుత్ ఏర్పాటు వంటివి గ్రామాభి వృద్ధికితోడ్పాటు అందిస్తాయని ఆయన పేర్కొన్నారు. అందుకే గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన చాలా ముఖ్యం అని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మహ బూబ్ నగర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, టంకర కృష్ణయ్య యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అచ్చెన్న, రామకృష్ణ, నాయకులు యాదిరెడ్డి, జహాంగీర్, నవనీత, రఘు దాసరి, గండీడ్ నర్సింహులు, దాచక్ పల్లి శ్రీనివాసులు, తిరుపతయ్య, కేశవులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవాలు అభినందనియాం

## - కలెక్టర్ సిక్త పట్నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, ఎస్పి యోగేష్ గౌతమ్





**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** సమాజ సేవకు అందిస్తున్న లయన్స్ క్లబ్ సేవాలు అభినందనీయమని కలెక్టర్ సిక్త పట్నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, ఎస్పి యోగేష్ గౌతమ్ లు అన్నారు గురువారం బాలాజీ గోల్డ్ మరియు సిల్వర్ ప్రయి వేట్ లిమిటెడ్, కార్పొరెట్ సోషల్ రెస్పాన్స్ బులిటి, లయన్స్ లైఫ్ చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్య ంలో లయన్స్ క్లబ్ మాజీగవర్నర్ సరిత హరి నారాయణ్ బట్టడ్ నెత్రు త్వంలో పట్టణం లోని కస్తూరి బా గాంధీ గురుకుల విద్యా లయంలోని విద్యార్థినీలకు 5లక్షల రూపాయలనిధులతో బెంకర్ బెడ్స్ ను జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ప్రారంబించారు 5లక్షల రూపాయల నిధులతో మహంకాళి వీధి లో గల బట్టడ్ స్వగృహం లో కంప్యూటర్ ట్రేనింగ్ సెంటర్ 7లక్షల 50,000రూపాయల

మిగతా 2లో

# ధాన్యం కొనుగోలు కేంద్రాల అవగాహన సదస్సు

## - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లాలో రబీలో వరి ధాన్యం కొనుగోలుకు 234, కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ఐకెపి సెంటర్లు 70, మెప్మా సెంటర్లు 4, %ూాజూ% సెంటర్లు160, రబీలో 2,87,297, మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరించినున్నట్లు అంచనా, సన్నబియ్యానికి దొడ్డు బియ్యానికి వేరువేరుగా కొనుగోలు కేంద్రాలు, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో రబీ 2024 %-% 25 , వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల అవగాహన సదస్సు లో పంట ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి అదనపు కలెక్టర్ అమరేందర్, ఆయా శాఖల అధికారుల, రైస్ మిల్లర్లతో, కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సమీక్ష సమావేశం నిర్వహించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 2024-25, రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలుకు పగడ్బందీ చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకూడదన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పటిష్ట ఏర్పాట్లను చేయాలన్నారు. జిల్లా నుండి ఈ సీజన్లో (2,87,297, ) రెండు లక్షల ఎనభై ఏడు వేల రెండు వందల తొంభై ఏడు, మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని వ్యవసాయ అధికారులు వేశారని తెలిపారు. జిల్లాలో 234,( ఐకెపి సెంటర్లు 70, మెప్మా సెంటర్లు 4,%ూాజూ% సెంటర్లు160, ) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం గ్రేడ్-ఏ రకం వరి ధాన్యం క్వింటాల్ కు రూ 2320/-, సాధారణ వరి రకంనకు రూ. 2300/- లు, సన్న రకం ధాన్యాన్ని కి అదనంగా 500 రూ.లు బోనస్ చెల్లించి కొనుగోలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 15, లోగా 234 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించా లని, కోనుగొలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన నాటి నుండి మిల్లులకు తరలించే వరకు పగడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సన్నబియ్యానికి దొడ్డు బియ్యానికి వేరువేరుగా కొనుగోలు కేంద్రాలు, ఏర్పాటు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస మౌలిక వసతులు కల్పించాలని త్రాగునీరు, షామియానా, కుర్చీలు ఏర్పాటు చేయాలని, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. ధాన్యం సేకరణ కు సంబంధించిన వివరాలను ట్యాబ్ లో ఎంట్రి ఏరోజు కారోజు పూర్తిచేయాలని ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎక్కడ ఎటువంటి సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఎవైన సంఘటనలు సంబంవించినట్లయితే వెంటనే పై అధికారుల దృష్టికి వెంటనే తీసుకువెళ్లాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుండి దాన్యం తరలింపునకు , లారీల కొరత ఏర్పడకుండా చూడాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో ప్యాడిక్లినర్లు, తేమశాతం కొలుచు మిషన్ లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి వచ్చె ప్రతి దాన్యం గింజను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గన్ని బ్యాగుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, తూకాలలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అవకతవకలు జరిగిన బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు.

## లయన్స్ క్లబ్ సేవాలు అభినందనియాం

(మొదటిపేజీ తరువాయి)



నిధులతో నూతన అంబులెన్సు వాహనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ఎస్పి యోగేష్ గౌతమ్ ప్రారంబించారు డియస్పి లింగయ్య కార్యక్రమ చిప్ కో-ఆర్డినేటర్ కుంభం శివకుమార్ రెడ్డి బాలాజీ గోల్డ్ మేనేజింగ్ డైరెక్టర్ బబిత సాకేత్ బట్టడ్ లయన్స్ క్లబ్ డిస్టిక్ ఫస్ట్ గవర్నర్ సురేష్ జగ్ననానీ, ఎంవి చారి రమేష్ చంద్రబాబు శక్తి పీఠం వ్యవస్థపకులు డాక్టర్ శాంత నంద్ స్వామి లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిఆర్‌రెడ్డి బాలాజీ కాంబ్లె రవి గౌడ్ జనార్ధన్,మోహన్ సాయినాథ్ జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఈ నెల16న ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ,జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో ఈనెల 16న బుధవారం నాడు ఉదయం 9నుండి 11గంటల వరకు ఉచిత కంటి చికిత్స శిబిరము నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూలు ఆప్తాలమిక్ అధికారి కొ్ట్ర బాలాజీ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనంలోని గది నెంబర్ 102లో కంటి శిబిరం ఉదయం 9నుండి 11గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.శిబిరంలో రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు,సాధారణ పరీక్షలు నిర్వహించి,అందులో అవసరమైన వారికి, క్యాటరాక్టు పొర గల వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు మహబూబ్ నగర్ ఏనుగొండ లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించ నున్నట్లు తెలిపారు. రోగులకు ప్రత్యేక అంబులెన్స్ ద్వార ఏనుగొండకు పంపనున్నట్లు తెలిపారు.రోగులు ముందుగా బి.పి,షుగర్ పరీక్షలు చేసుక్కొని రిపోర్టు వెంట తెచ్చుకోవాలని తెలిపారు.ఈ ప్రాంత రోగులు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఓటర్ కార్డు,ఏదేని గుర్తింపు కార్డు అయన జిరాక్స్ కాపీ, ఫోన్ నెంబర్ ని తమ వెంట తెచ్చుకోవాలని తెలిపారు వివరాలకు 9440876556, 7386940480 లో సంప్రదించాలన్నారు.

## స్వచ్ఛ భారత్ నిర్వహించిన జిల్లా అధ్యక్షులు తపాల రామాంజనేయులు



**గద్వాల మేజర్ న్యూస్:** రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మరియు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, పాలమూరు యం పి డి. కె. అరుణ సూచన మేరకు గావ్ చలో - బస్తీ చలో కార్యక్రమం లో భాగంగ శక్తి కేంద్ర ఇంచార్జి శ్యామ్ రావ్ ఆధ్వర్యంలో గద్వాల పట్టణం 19 వ వార్డ్ బూత్ నంబర్లు 253,252లో జిల్లా అధ్యక్షులు తపాల రామాంజనేయులు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ రాధాకృష్ణ వార్డులో బూతు కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి, వార్డులలో జెండాలు పట్టుకొని ర్యాలీ నిర్వహించి బీజేపీ సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేశారు. అనంతరం హౌసింగ్ బోర్డ్ అయ్యప్ప గుడి పరిసరాలలో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. వార్డు లోని విశ్వకర్మ, ముద్ర లోన్లు ,ఉజ్వల లబ్దిదారులనను కలవడం జరిగింది. సీనియర్ బీజేపీ కార్యకర్తలను కలిసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు కె.రాఘవేందర్ రావ్, సోమిశెట్టి రవి, వెంకట్ రామ్ రెడ్డి, చిన్నయ్య నాయుడు, శ్రీధర్, గోశాయి వేణు , మహేష్ కుమార్, రంజిత్ కుమార్, సురేష్, జగదీష్, రాఘవేంద్ర, ప్రవీణ్, ప్రభాకర్, చందు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## 14న భారత రాజ్యాంగం -పరిరక్షణ అంశంపై ‘సాహిత్య సదస్సు- కవి సమ్మేళనం ‘

**పాలమూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ సాహితీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న “ భారత రాజ్యాంగం - పరిరక్షణ “ అంశంపై సాహిత్య సదస్సు, కవి సమ్మేళనం నిర్వహించనున్నామని తెలంగాణ సాహితి అధ్యక్ష కార్యదర్శులు ఎమ్. డీ ఖాజామైనుద్ధిన్, కొ‌ప్పోలు యాదయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం సాయంత్రం 4 గంటలకు మహబూబ్ నగర్ పట్టణంలోని న్యూటౌన్ వాగ్దేవి జూనియర్ కళాశాలలో జరగనున్న సాహిత్య సదస్సు, కవి సమ్మేళనంలో కవులు, సాహిత్య అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని వారు ప్రకటనలో కోరారు.

## వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సింగిల్ విండో అధ్యక్షులు పి. విష్ణువర్ధన్ రెడ్డి



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పి. విష్ణువర్ధన్ రెడ్డి 10.04.2025 నాడు పిపిసి పెద్దమందడి, పిపిసి మణిగిళ్ళ , పిపిసి అల్వాల, పిపిసి మోజర్ల, పిపిసి మద్దిగట్ల, పిపిసి గట్లఖానాపూర్ వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే ఖాతాల్లో పైకం జమ అవుతాయని దళారులను నమ్మవద్దని సన్నవడ్ల కు రూ.500 బోనస్ ఇస్తామని అన్నారు. %ూ% గ్రేడ్ వడ్లకు రూ.2320/- కాగ సన్నవడ్లకు బోనస్ 500/-కలుపు కొని క్వింటాల్ కు 2820/- రూపాయలు రైతులకు లబ్ధి చేకురుతుందని రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ప్రధానధ్యేయమని, రైతు లెవరు ఇబ్బందులు పడకుండా ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చెర్మన్ రామకృష్ణ రెడ్డి,మాజీ సింగిల్ విండో అధ్యక్షులు వి .శ్రీనివాసు రెడ్డి , సింగిల్ విండో డైరెక్టర్ నరేష్,రామ్ సింగ్ మరియు మన్యంకొండ,ఎంపీపీ రఘు ప్రసాద్,బుచ్చిలింగం,సత్యరెడ్డి,లక్ష్మీకాంత రెడ్డి ,శివ రెడ్డి,బాల్ రెడ్డి,మణికుమార్,రవీందర్ రెడ్డి ,శ్రీనివాసు రెడ్డి,రవి కుమార్, బుచ్చన్న ,అగ్రికల్చర్ ఆఫీస్ సైదులు మరియు ఏఇవో లు, సంఘ సిబ్బంది, రైతులు మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన పూటీల మాసయ్య (74) అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్యాశీలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలు కాంగ్రెస్ నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న నాయకులు చంద్రశేఖర్ కేతపల్లి వెంకటయ్య మేస్త్రి బాలయ్య కొంకలి కృష్ణయ్య ధన్వాడ నాగరాజు కొంకలి వెంకటేష్ కర్రేల శ్రీరాములు కవెల రాములు శ్రీశైలం సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు.

## దళారులకు వరి ధాన్యం అమ్మి మోసపోవద్దు



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు గురువారము మండలంలోని ఫర్దిపూర్, పల్లమర్రి, లాల్ కోట గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతుల తమ ధాన్యాన్ని దళారులకు అమ్ముకోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని అమ్మాలని రైతులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తూ ముందుకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముచ్చింతల అప్పంపల్లి సింగల్ విండో చైర్మన్లు ఉమామహేశ్వర్ రెడ్డి సురేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లమర్రి నరేందర్ రెడ్డి మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి వెంకటేష్ శివకుమార్ రామేశ్వర్ రెడ్డి పల్లమర్రి రాజేందర్ రెడ్డి కృష్ణయ్య వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే యెన్నం



**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ పట్టణం లోని కల్వరీ గుట్ట మీద నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు మరియు వాటర్ ట్యాంక్ కు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కల్వరీ గుట్ట పైకి వచ్చి ప్రార్థనలు నిర్వహించుకునే క్రైస్తవ సోదరులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు సిసి రోడ్ ను అలాగే తాగునీటి సౌకర్యం కొరకు వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఇక్కడ వచ్చే భక్తులకు ఇన్నాళ్లు రోడ్డు మార్గం సరిగ్గా లేకపోవడం వల్ల వాళ్ళు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. సిసి రోడ్ ఏర్పాటుకు వాటర్ ట్యాంక్ ఏర్పాటుకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని, త్వరలో అందుబాటులోకి వస్తాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు బెక్కెరి మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జాజిమొగ్గ నరసింహులు, క్రిస్టియన్ మైనారిటీ పట్టణ అధ్యక్షులు సామ్యూల్ దాసరి , కల్వరీ మెన్నోనైట్ బ్రిత్రీన్ చర్చి కమిటీ సభ్యులు ఎం వరప్రసాద్, జాకబ్, డేవిడ్, టైటస్ రాజేందర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన వంట గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలి - సిపిఎం ఆధ్వర్యంలో నిరసన



**పాలమూరు మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లెగోపాల్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలు ఉపసంహరించుకోవాలని కోరుతూ గురువారం సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఖాళీ సిలిండర్ల తో, కట్టెల పొయ్యిని వెలిగించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలు కాపాడుతూ పేదలపై భారాలు మోపుతోందని, అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధర తగ్గినప్పటికీ బిజెపి ప్రభుత్వం గ్యాసు,పెట్రోలు, డీజిలు ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని విమర్శించారు . నరేంద్ర మోడీ విధానాల వల్ల రోజు, రోజుకు నిరుద్యోగం, పేదరికం అసమానతలు తీవ్రమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి పద్మ, జిల్లా కమిటీ సభ్యులు, నాయకులు జి రాజ్ కుమార్, సుమిత్ర అంజమ్మ,నాగలక్ష్మి, సుశీల, కమర్ అలి,భరత్ వి. హనుమంతు, శివయ్య పాల్గొన్నారు.

## వైభవంగా రథోత్సవం



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చేగుంట గ్రామంలో వెలసిన పార్వతి పరమేశ్వరుల బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గురువారం సాయంత్రం స్వామి వారి రథోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యుత్ దీపాలు, తోరణాలు ,పుష్పాలతో అలంకరించిన రథోత్సవంపై ఉత్సవ విగ్రహాలకు ఆలయ పీఠాధిపతి క్షీరలింగ మహాస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఆనంతరం భక్తులు భక్తి శ్రద్ధలతో శివ నామ శాస్మరణతో మహారథోత్సవాని ముందుకు లాగారు. ఈ జాతర ఉత్సవాలకు చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణా భక్తులు పాల్గొన్ని స్వామి వారికి మొక్కులు చెల్లించి, దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## భీమ్ దీక్ష ముగింపు సభను విజయవంతం చేయండి : రెడ్డపాకుల శివశివశంకర్



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** తెలకపల్లి మండలం పరిధిలోనిఆలేరు గ్రామంలో స్వేరోస్ జిల్లా నాయకులు మల్లేష్ ఆధ్వర్యంలో 13న తలకొండపల్లిలో జరగబోయే భీమ్ దీక్ష ముగింపు సభ గోడపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ మాట్లాడుతూ భీమ్ దీక్ష ద్వారా జ్ఞానం పొందేలా ప్రజలందరినీ చైతన్య పరుస్తున్నామని తెలియజేశారు, ప్రతి ఒక్కరూ తలకొండపల్లిలో జరగబోయే ముగింపు సభకు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా నాయకులు కొమ్ము రమేష్, మాజీ మండల అధ్యక్షులు తిరుపతి, ప్రవీణ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోయిల్ కొండలో ఏర్పాటు చేసిన వారి కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వైవిధ్యాసాగర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం వరి ధాన్యాన్ని పండించిన రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవడం జరిగిందని తెలిపారు. తాసిల్దార్ రాజ గణేష్, ఎంపీడీవో కాలప్ప, మండల వ్యవసాయ అధికారి వేమారెడ్డి, ఐకేపీ ఏపీఎం మల్లేష్ ,మాజీ ఎంపిటిసి యాదవ్ కుమార్ ,కాంగ్రెస్ పార్టీ మండల యువత అధ్యక్షులు విక్రమ్ గౌడ్, జగన్ గౌడ్, గౌస్ , నాగరాజు, రామస్వామి , వివో ఏ నరేష్ గౌడ్, మహిళా సంఘం సభ్యులు బాలమణి ,అమృతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మండల వాసి అల్లే నాగయ్యకు డాక్టరేట్ పట్టా



**వంగూరు మేజర్‌న్యూస్:** మండలానికి చెందిన విద్యార్థి అల్లే నాగయ్యకు ఉస్మానియా విశ్వవిద్యాలయం హైదరాబాద్ వారు తెలుగు విభాగంలో దాశరథి రంగాచార్య జీవితము సాహిత్యము సమగ్ర పరిశీలన అనే అంశంపై డాక్టర్ జ్యోత్స్న ప్రభ పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసినందున పిహెచ్ డి పట్టాను బుధవారం అందజేసినట్లు తెలిపారు. మండల పరిధిలోని రంగాపూర్ గ్రామానికి చెందిన అల్లే నాగయ్య బాలస్వామి లక్ష్మమ్మ దంపతులకు ఏకైక కుమారుడు. రంగాపూర్ గ్రామంలో నాగయ్య ప్రాథమిక ఉన్నత విద్యను అభ్యసించాడు. కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివి బిఏ డిగ్రీ ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం ప్రాచ్య కళాశాలలో చదివి ఎంఏ పీజీని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాలలో పూర్తిచేసి పి హెచ్ డి లో ప్రవేశం పొంది దాశరథి రంగాచార్య జీవితం సాహిత్యం సమగ్ర పరిశీలన అనే అంశంపై పరిశోధన చేసి పీహెచ్ డి పట్టాను పొందడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ప్రాంతానికి చెందిన పేద కుటుంబంలో పుట్టిన విద్యార్థికి డాక్టరేట్ పట్టా రావడం పట్ల పలువురు అభినందించారు.

## ఐదు లక్షల రూపాయల ఎల్ఓసి అందజేత



**నర్వ మేజర్ న్యూస్:** సీపూర్ గ్రామానికి చెందిన ఎల్లంపల్లి. అకిల్ తండ్రి వేణు.గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చేరారు, మెరుగైన వైద్యం తో హార్ట్ సర్జరీ నిమ్స్ హస్పేటలో డాక్టర్లు విజయవంతం చేయడం జరిగింది. వారి ఆర్థిక ఇబ్బందులను గౌరవ మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి దృష్టికి స్థానిక నాయకులు తీసుకుపోగా వెంటనే స్పందించి నిమ్స్ హాస్పటల్ డాక్టర్లతో మాట్లాడి, మెరుగైన వైద్యం అందించాలని కోరారు.వారి చికిత్స నిమిత్తం 5 లక్షల రూపాయల ఎల్ఓసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీసం చెన్నయ సాగర్, జిల్లా డిసిసి జనరల్ సెక్రెటరీ నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుదర్శన్ గౌడ్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## మల్కాపూర్ గ్రామంలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ నిర్మాణం వెంటనే పునరుద్ధరించాలి

### - రిలే నిరాహార దీక్షలు ప్రారంభించిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందికొండ గీత



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ మండలం మల్కాపూర్ గ్రామంలో దాదాపు 30 సంవత్సరాల క్రితం నిర్మించిన డ్రైనేజీ నిర్మాణం పూర్తిగా దెబ్బతిని పూడికతో నిండుకున్నదని దెబ్బతిన్న డ్రైనేజీని వెంటనే పునరుద్ధరించాలని పూడిక తీసి వర్షపు నీరు సాఫీగా వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం పార్టీ మల్కాపూర్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో టెంట్ వేసి రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందికొండ గీత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలే దేశ అభివృద్ధికి పట్టుకొమ్మలని చెప్పుకునే పాలకులు గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికీ అనేక రకాల సమస్యలు సిపిఎం పార్టీ సర్వే సందర్భంగా వెలుగులోకి వచ్చాయని ఆమె అన్నారు 75 సంవత్సరాల స్వాతంత్రం అనంతరం కూడా ఇప్పటికి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు కనీస సౌకర్యాలు అయిన రోడ్లు డ్రైనేజీ మంచినీరు విద్యుత్తు లైట్లు సరిగా లేకపోవడం వల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు గత 30 సంవత్సరాల క్రితం మల్కాపూర్ గ్రామంలో ఊరు బయట నుంచి వెళ్లే పాటు కాలువను గ్రామంలోకి మళ్లించి దళిత వాడల గుండా డ్రైనేజీ నిర్మించడం జరిగింది కానీ ఈ 30 సంవత్సరాల కాలంలో ఆ డ్రైనేజీకి మరమ్మతులు గాని పూడికతీత చేయకపోవడం వల్ల వర్షాకాలంలో పేద ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులు ఏర్పడి అధిక వర్షం వస్తే డ్రైనేజీ నిండుకొని ఇళ్లల్లోకి నీరు వస్తున్నాయని ఆమె అన్నారు గతంలో 10 సంవత్సరాలు గా వున్న శాసనసభ్యులు గా పనిచేసిన మర్రి జనార్దన్ రెడ్డి కి ఈ విషయంపై అనేకసార్లు అతని దృష్టికి తీసుకువచ్చిన ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదని అధికారులకు కూడా ఈ విషయమై వినతులు ఇచ్చిన సమస్య పరిష్కారం కాకపోవడం వల్ల వర్షాకాలం వస్తుందంటే దళిత వాడలో ఉండే ప్రజలకు గుండెల్లో గుబులు పడుతున్నాయని ఆమె అన్నారు ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి మల్కాపురం ఊట కాలువ డ్రైనేజీని పూడిక తీసి వెంటనే పునరుద్ధరించాలని ఆమె డిమాండ్ చేశారు..అందులో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని పెన్షన్లు మహిళలకు 2500 రూపాయల విద్యార్థులకు స్కూటీలు యువకులకు ఎలాంటి షరతులు లేకుండా రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రుణాలు అందించాలని రైతులకు మేలు రకమైన విత్తనాలు ఎరువులు అందించాలని రైతు రుణమాఫీ అమలు కానీ రైతులను వెంటనే గుర్తించి వారికి రుణమాఫీ వెంటనే చేయాలని ఆమె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మల్కాపూర్ గ్రామంలో ఉన్న కనీస సౌకర్యాలు వెంటనే పరిష్కరించాలని లేదంటే కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల ఏరియా కార్యదర్శి పొదిల రామయ్య సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి నాగరాజు గౌడు శాఖ సభ్యులు శ్రీనివాసులు మహేష్ లింగం కృష్ణ వెంకటయ్య బాలస్వామి వేణు భాస్కర్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## చోరీకి గురైన మొబైల్ ఫోన్ల రికవరీ చేసి బాధితులకు అప్పగించిన ఎస్.పీ జానకి





**మహబూబ్ నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** దొంగతనానికి గురైన మొత్తం100 మొబైల్ ఫోన్లను గుర్తించి వాటిని బాధితులకు గురువారం మహబూబ్ నగర్ జిల్లా ఎస్.పీ డి. జానకి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.పీ మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల కాలంలో దొంగతనానికి గురైన మొత్తం100 మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు అందజేసినట్లు తెలిపారు. మొబైల్ ఫోన్లు చోరీకి గురైన పౌరులు సీఈఐఆర్ (Central Equipment Identity Register) పోర్టల్ ద్వారా తమ ఫోన్లను ట్రాక్ చేసి తిరిగి పొందే అవకాశం ఉందని వివరించారు. ఫోన్‌ల రికరవరీలో కృషి చేసిన సిబ్బందిని క్యాష్ రివార్డుతో ఎస్.పీ సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా మహబూబ్ నగర్ జిల్లా పోలీసులు సైబర్ భద్రత ప్రజల ఆస్తుల రక్షణ పై ఎంతోగానో కట్టుబడి ఉన్నారని ప్రజలకు నమ్మకమైన శ్రేయోభిలాషులుగా లేచారని మరోసారి నిరూపించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆదనాపు ఎస్పీ రాములు, సాయుధ విజువల్ ఆదనాపు ఎస్పీ సురేష్ కుమార్, డి.సి.ఆర్.బి డి ఎస్ పి రమణారెడ్డి, ఏ ఆర్ డి ఎస్ పి శ్రీనివాసులు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఎజాజ్ ఉద్దీన్, ఆర్ ఐ లు కృష్ణయ్య, రవి, టూ టౌన్ ఎస్ఐ విజయ భాస్కర్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర దొంగల ముఠాను పట్టుకున్న కొత్తకోట పోలీసులు వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వర రావు

### - బంగారు దుకాణంలో 6తులాల బంగారం దొంగతనం



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** బంగారు కొనుగోలు చేయాలని దుకాణానికి వచ్చి బంగారు బిస్కెట్ దొంగతనానికి పాల్పడిన సంఘటన వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణంలో చోటుచేసుకున్నది. కేసు వివరములు: ఫిర్యాది దారునికి కొత్తకోట టౌన్ లో శ్రీ శివహనుమాన్ అనే జ్యువెలేరి షాప్ కలదు. తేదీ:03.04.2025 నాడు ఉదయం అందజ 10:00 గంటల సమయంలో పిర్యాది ఇప్పటిలాగే తన జువెలరీ షాపు తెరిచి మహబూబ్ నగర్ లో పని ఉండగా తన గుమాస్తా అయిన మహేందర్ మరియు రవి లకు షాపు. చూసుకోమని బాధ్యతలు అప్పగించి వెళ్ళినాడు, పిర్యాది షాప్ నుండి వెళ్ళే సమయంలో గోల్డ్ బిస్కెట్ బరువు దాదాపు 60.159 గ్రాములు గలదానిని పిర్యాది కూర్చునే చోట కౌంటర్లో పెట్టి, లాంగ్ చైన్ పుస్తెలతాడు చేయడానకి వర్కర్ కి ఇవ్వమని చెప్పి వెళ్ళినాడు, సిర్యాది మహబూబ్‌నగర్‌లో ఉండగా పిర్యాది యొక్క గుమస్తా మచ్చేందర్ తనకు ఫోన్ చేసి కౌంటర్లో ఉన్న బంగారు బిస్కెట్ కనిపించడం లేదని చెప్పగా వెంటనే పిర్యాది షాప్‌కి వచ్చి షాపులో ఉన్న సీసీ కెమెరాలు చూడగా ఉదయం దాదాపు 11:15 నిమిషాలకు ముగ్గురు ఆడవాళ్లు మరియు ముగ్గురు చిన్నపిల్లలతో కలిసి తన షాపు దగ్గరికి వచ్చి షాపులో గుమస్తాతో బేరమాడుతున్నట్లు నటించి అందులో నుండి ఒక అమ్మాయి వయసు దాదాపు 12.సంవత్సరాలు షాపు కౌంటర్లో నుండి గోల్డ్ బిస్కెట్ దొంగిలిం చినట్లుగా స్పష్టంగా కని పించినది, అట్టి దొంగలు కస్టమర్లు గా నటించి పిర్యాది షాప్ లో నుండి బంగారు బిస్కెట్ దొంగిలిం చుకొని పారిపోవడం జరిగింది. నేరస్తులను పట్టుకోవడానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్, వనపర్తి పర్యవేక్షణలో,వనపర్తి డి ఎస్పీ, వెంకటేశ్వర్ రావు, కొత్తకోట సీఐ, రాంబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, తేది 10.04.2025 నాడు నిందితులలో ఏడుగురిని అదుపులోకి తీసుకొని, ప్రశ్నించగా, నిందితులు తాము చేసిన నేరమును ఒప్పుకున్నారు. నేరం చేసిన తీరు: మొత్తం ఏడుగురు వ్యక్తులు అందులో ఇద్దరు మగ వారు, ఐదు మంది ఆడవారు, అందులో ఇద్దరు అందాజ 12 సంవత్సరాలు గల అమ్మాయిలు, ముందుగానే వేసుకున్న పథకం ప్రకారం తేదీ 02.04.2025 నాడు రాత్రి 10:30 గంటల కు కొత్తకోట పట్టణానికి వచ్చి, %=ఖ% రెసిడెన్సీ అను పేరు గల లాడ్జి లో రూమ్ తీసుకొని బస చేసినారు. తిరిగి తేది 03.04.2025 నాడు ఉదయం పుట బంగారు షాపును చూసుకొని అందులో షాప్ కౌంటర్ లో యజమాని లేదని గమనించి షాపులోకి ఆడవారు అందరూ బంగారు కొనుగోలు చేయుచున్నట్లు గా నటించి బంగారు షాపులో ఉన్న వ్యక్తికి అడ్డంగా ముగ్గురు నిలబ డి మాట్లాడుతూ ఉండగా అందులో మిగితా ఇద్దరు కలిసి ఒక కుర్చీ తీసుకొని దాని పై ఎక్కి కౌంటర్ టేబుల్ గ్లాస్ అర నుండి బంగారు బిస్కెట్ను షాపులో పనిచేస్తున్న వ్యక్తికి కనిపించకుండా దొంగిలించినారు. అక్కడి నుండి బయటకు వచ్చి ఆటోలో కొద్ది దూరం వెళ్లి పథకం ప్రకారం అప్పటికే అక్కడ వారి వెంట వచ్చిన మగవారు కారు ఆపుకొని, వీరికోసం ఎదురు చూస్తూ ఉండగా, అట్టికారు ఎక్కి కర్నూల్ వైపుకు పారిపోయినారు.

నేరస్తుల వివరరాలు : నంద కిషోర్ పవార్ తండ్రి కిషోర్ పవార్, వయస్సు :30 సంవత్సరాలు, కులం పర్ది, వృత్తి: వ్యవసాయం, నివాసం: రాంగవన్ గ్రామం చన్నవంగి మండలం, జాల్నా జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రం. రోహిత్ మచ్చీంద్ర దుకాలే సియో మచ్చీంద్ర దుకాలే, తండ్రి మచ్చింద్ర దుకాలే, వయస్సు: 22 సంవత్సరాలు, కులం: వడ్డార్, ఓసీ: అగ్రిల్ రో పచోడ్ గ్రామం, పైఠాన్ మండలం, ఔరంగాబాద్ జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రం. ఆకాష్ అన్ కుష్ పాదుల్కర్ ఏ అజయ్ఏ జ్యోతిరామ్ బాబా సాహెబ్ సోలూరికే సో బైలా సాహెబ్ రాజా రామ్, వయస్సు 25 సంవత్సరాలు, కులం గిసాడి, డీ అగ్రిడ్జే గడి గ్రామం, దేవరాయ్ పోస్ట్, బీడ్ జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రం. సోనాలి అంకుష్ పడల్కర్ అ ఏసీతాల్ భర్త సోలే అదుల్కర్ అజయ్ జ్యోతిరామ్ బేబ్ సేజ్ 22 సంవత్సరాలు, కులం కులం దిసాడి, డిగ్రాడ్ గ్రామం, దేవరత్ పోస్ట్, బీడ్ జిల్లా, మహర్. నిర్మల భాయి కాలే భర్త పండిత్ కాలే వయస్సు: 64 సంవత్సరాలు, కులం పార్ధి రంగవరం గ్రామం, చన్నవంగి మండలం మహారాష్ట్ర రాష్ట్రం. మైనర్ బాలిక వయస్సు : 13 సంవత్సరాల, మైనర్ బాలిక వయస్సు సుమారు 12 సంవత్సరాలు నేరస్తుల నుండి స్వాదీనం 6 తులాల బంగారం. స్విఫ్ట్ డిజైర్ కారు 3- సెల్ ఫోన్లు. స్వాధీనం కేసును చెడించి నేరస్తులను పట్టుకుని, వారి నుండి నగదును మరియు బంగారు వస్తువులను స్వాదీనం చేసుకోవటానికి సహకరించిన పోలీసు అధికారులు,సిబ్బందిని కొత్తకోట సీఐ, రాంబాబు,కొత్తకోట ఎస్సై, ఆనందు, సిసిఎస్ ఎస్సై, రామరాజు, కానిస్టేబుళ్లు, మురళి, యుగంధర్ గౌడ్, సత్యనారాయణ,మహిళ కానిస్టేబుల్, ప్రవళిక, డిఎస్పీ అభినందించి నగదు రివార్డు అందజేశారు. కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, కొత్తకోట సీఐ, రాంబాబు,కొత్తకోట ఎస్సై, ఆనందు, సిసిఎస్ ఎస్సై, రామరాజు పోలీస్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
11 ఏప్రిల్ 2025

## గురుకుల సీట్లు సాధించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఐదవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితా ల్లో మొదటి రౌండ్ సీట్ల కేటాయింపు ఫలితాల్లో ఉప్పునుంతల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మొత్తం ఏడుగురు విద్యార్థులు ఆలూరి అక్షర, బోల్లె తన్వి, ఆలూరి పూజిత బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మన్ననూరులో, ఎదురిశెట్టి కీర్తన మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాల వెల్లూరులో లో, ఇప్పటి భవ్య శ్రీ సాధన గురుకుల పాఠశాల బోరబండ లో, ఎదురిశెట్టి వరుణ్ తేజ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల అచ్చంపేట లో, బుల్గమ్ మహేందర్ గౌడ్ మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాల కేశంపేటలో సీట్లు సాధించారు సీట్లు సాధించిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేష్, చందన, సంగీత విద్యార్థులను బాగా చదువుకొని భవిష్యత్తులో గొప్ప స్థాయికి ఎదగాలని అభినందించారు. పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ సౌకర్యాలను వినియోగించుకొని మంచి విద్యను పొందాలని కోరారు. మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయుల సేవలను అభినందించారు.

## గురుకుల ఫలితాల్లో 25 సీట్లు సాధించిన సాందీప పాఠశాల విద్యార్థులు



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ ఈ సంవత్సరం ఫిబ్రవరి 23న నిర్వహించిన 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షలో మండల కేంద్రంలోని సాందీప పాఠశాల విద్యార్థులు 1%డ%2 విడతల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి 25 సీట్లు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ కాంతయ్య మరియు ప్రిన్సిపాల్ కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను వారు అభినందించారు. ఉపాధ్యాయులు సుధాకర్, నవీన్, రేవతి, రాగిణి, కవిత, పాతిమా, శ్రీలత, దీన, స్వర్ణలత, మేఘన మరియు స్కూల్ యాజమాన్యం గురుకులలో 25 సీట్లు సాధించిన విద్యార్థి విద్యార్థినిలకు శుభాకాంక్షలు తెలియజేసారు.

## ప్రారంభమైన వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న ఆచార్యపూర్ గ్రామపంచాయతీ సమీపంలో ఉన్న శ్రీ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయని ఆలయ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ తెలిపారు. అదే విధంగా వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మండల కేంద్రమైన కోయిలకొండలో వీరభద్ర స్వామిని ప్రత్యేక అలంకరణ చేసి పల్లకి సేవ ఆలయ నిర్వాహకులు ఘనంగా ఊరేగింపు తీశారు. నంది కోలాల నృత్యాలతో, భక్తి పాటలతో, భజన పాటలతో కోలాటాల నృత్యాలతో పల్లకి సేవ కొనసాగింది. అనంతరం స్వామి వారిని వీరభద్ర క్షేత్రం పైకి తీసుకువెళ్లి అక్కడ ఆలయ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు శ్రీ వీరభద్ర స్వామి భక్తుడు శివకుమార్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో, వీరభద్ర స్వామి ఆలయ పూజారులు రాము ,దిలీప్ శర్మ మాజీ సర్పంచ్ కృష్ణయ్య, మాజీ ఎంపిటిసి రోజా జగన్ గౌడ్, నాగరాజు, రామస్వామి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో హ్యాండ్ వాష్ కార్యక్రమం నిర్వహించిన రామచంద్రమ్మ టీచర్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో పీర్ల గుట్ట ఒకటవ అంగన్వాడీ కేంద్ర లో హ్యాండ్ వాష్ కార్యక్రమం మరియు స్త్రీలు గర్భిణీ గా ఉనప్పుడు తీసుకోవాలసిన జాగ్రతల గురించి ఆహారం పండ్లు ఆకుకూరలు తీసుకోవాలని వివరించారు ఈ కార్యక్రమం లో (సి డి పి ఓ )హాజీరా, అంగన్వాడీ టీచర్ రామచంద్రమ్మ, ఆయా ఉమా బాయ్,పిల్లల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## భక్తుల కొంగు బంగారం జట్టి హనుమాన్ : 12న జాతరమహొత్సవాలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణ పేట జిల్లా మండ లంలోని జాజాపూర్ లో వెల సిన జట్టి హనుమాన్ భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లు తున్నాడు. జాతరఉత్సవాలు ఈ నెల 12న శనివారం ఘనంగా నిర్వ హించేందుకు నిర్వాకులు ఘనంగా ఏర్పాట్లు చేశారు. చరిత్ర లోకి వెళితే నిజాం (రజాకార్ల) కాలంలో గ్రామం లోని పంచకట్టపై ప్రతిష్టించిన ఆంజనేయస్వామి విగ్రహాన్ని తొలగించారని పూర్వీకులు చెబుతుంటారు. అదేచోట 19 90లో ఆర్ ఎస్ ఎస్ కార్యక ర్తలు ఆలయం నిర్వహించి జట్టి హనుమాన్ ను ప్రతిష్టిం చి హనుమాన్ జన్మదినాన జాతర ఉత్సవాలు నిర్వహి స్తూ వస్తున్నారు. అయితే అప్పటి నుంచి స్వామివారు భక్తుల కోర్కెలు తీరుస్తూ భక్తు ల కొంగుబంగారం గా ఇలవే ల్పుగావిరాజిల్లుతూ పూజలు అందుకుంటున్నారు. ప్రధానం గా జాతర ఉత్సవాల్లో స్వామి వారి ఆలయం ముందు నిర్వ హించే యజ్ఞహెూమంలో సంతానం లేని భక్తులు కూర్చుంటే వచ్చే జారర నాటి కి స్వామివారుసంతానం ప్రాప్తిస్తున్నాడని భక్తుల ప్రగా ఢ విశ్వాసం. అలా సంతానం కలిగిన భక్తులు జాతర ఉత్స వాల్లో స్వామివారి ముందు తమ శిశువు ను బంగారం (బెల్లం)తో కానీ లడ్డుతో కానీ, నాణేలతో మొక్కుబడిగా తులాభారం నిర్వహించి స్వామివారి కి సమర్పిస్తారు. ఈనెల 12న శనివారం స్వామివారి ఉత్సవాల సంద ర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి యజ్ఞ హెూమం నిర్వహించిన అనం తరం తులాభారం కార్యక్రమం నిర్వహిస్తారు. ఆతరువాత ప్రసాద వితరణ, పెద్ద ఎత్తున అన్నదానం చేస్తారు. ఉత్సవా ల్లో పాల్గొనేందుకు ఉమ్మడి రాష్ట్రం, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి తులాభారం నిర్వ హిస్తారు. ఉత్సవాలు ఈసారి నిర్వాహకులు ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు భారీ ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

## ఎంపీ డికె అరుణ కృషితో సీసీరోడ్డు పనులు ప్రారంభించిన కొండా ప్రశాంత్ రెడ్డి



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం కేంద్రం లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కొండా ప్రశాంత్ రెడ్డి మదనాపురం మండల కేంద్రంలో వడ్డెర గేరిలో మన ప్రియతమ నాయకురాలు ఎంపి శ్రీమతి డికె అరుణ కృషితో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులలో మంజూరి అయిన సీసీ రోడ్డు నిర్మాణం అంచనా విలువ రూపాయలు 500000. ఈ సందర్భంగా నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి కొండా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ఎంపీ డీకే అరుణ ఎంతో కృషి చేస్తున్నారని అదేవిధంగా మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి బిజెపి కార్యకర్తపై ఉందని కోరడం జరిగింది. ఇట్టి అభివృద్ధి పనుల మంజూరు కు సహకరించిన మహబూబ్నగర్ పార్లమెంటు బిజెపి కన్వీనర్ శ్రీ డోకూరు పవన్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో మదనాపూర్ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి తో పాటు, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ బాబు గౌడ్, మండల, మరియు వివిధ గ్రామాల నాయకులు, కొండ వెంకటేశ్వర శెట్టి, శ్రీనివాస్, పరశురాములు, నితిన్ కుమార్,కృష్ణ, సంజీవ్ కుమార్, కురుమన్న ,వడ్డె రాజు, బురాన్ ,రమేష్, యాదగిరి, కొండన్న ,బాలవర్ధన్, పాపన్న, వెంకటేష్, ప్రకాష్ రేణు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా 25వ శనేశ్వర దేవాలయం వార్షిక పూజలు ప్రారంభం

### - నేడు శనేశ్వర స్వామికి శతకుంభ తైలబిషేకం



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వడ్డేమాన్ గ్రామంలోని శ్రీ నందీశ్వర శనేశ్వర దేవాలయ 25వ వార్షిక బ్రహ్మోత్సవ ప్రత్యేక పూజలు గురువారం నాడు ఆలయ చైర్మన్ వి. గోపాలరావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ గవ్వ మఠం విశ్వనాథ శాస్త్రి వేద అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో మొదటగా మహాగణపతి పూజ ప్రారంభించి పుణ్యాహవాచనం, రక్షాబంధనం,నవగ్రహ పూజలు,వేద బ్రాహ్మణ అర్చక బృందం చే శాస్త్రోక్తంగా నిర్వహించారు.శుక్రవారం నాడు శనేశ్వర స్వామి వారికి 1000 కుంభాలతో నువ్వుల నూనెతో ప్రత్యేకంగా శతకుంభభిషేకం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఈ ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కమిటివారు కోరారు.పరమశివునికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం ప్రత్యేక ద్రవ్యాలతో విశేషంగా అభిషేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వీరశేఖర్, పుల్లయ్య, ప్రభాకరచారి,అర్చకులు గవ్వమటం శాంతి కుమార్, ఉమ్మయ్య, మల్లికార్జున్, గ్రామస్తులు, భక్తులు, ఆలయ సిబ్బంది గోపాల్ రెడ్డి,మహిళలు తదితరులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

## స్టాచ్యూ ఆఫ్ యూనిటీని సందర్శించిన రాష్ట్ర మంత్రులు, ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు



**గద్వాల మేజర్ న్యూస్:** గుజరాత్‌లోని సత్పురా, వింధ్యాంచల్ పర్వత శ్రేణుల్లోని నర్మదా నది తీరంలో. కెవాడియా ప్రాంతంలో. ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐక్యతా (స్టాచ్యూ ఆఫ్ యూనిటీ ) విగ్రహాన్ని, టెంట్ సిటీని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు , గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సందర్శించారు. తెలంగాణలో ప్రపంచ స్థాయి పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, పెట్టుబడులను, పర్యాటకులను ఆకర్షించడం, అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం, ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశంలో నూతన పర్యాటక విధానాన్ని తీసుకువచ్చామని అన్నారు. తెలంగాణ పర్యాటక అభివృద్ధిలో భాగంగా దేశీయ, అంతర్జాతీయ పర్యాటక ప్రదేశాలను సందర్శించి, తెలంగాణ పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను అధ్యయనం చేస్తున్నామని దీంట్లో భాగంగానే స్టాచ్యూ ఆఫ్ యూనిటీ, టెంట్ సిటీని సందర్శించామని మంత్రి జూపల్లి తెలిపారు. 2027 %డ% 2028 సంవత్సరాల్లో తెలంగాణ జరగనున్న గోదావరి, కృష్ణ పుష్కరాలకు సంబంధించి సందర్శకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు టెంట్ సిటీలో ఉన్న వసతులను అధ్యయనం చేశామని చెప్పారు. ఇలా తెలంగాణ పర్యాటక అభివృద్ధికి ఉన్న ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. మంత్రుల వెంట పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణ రెడ్డి, డా. రాజేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో విశ్వవాసు సంవత్సర చైత్ర పౌర్ణమి సందర్భంగా ఈనెల 12నా శనివారం నాడు ఉదయం10.30 గంటలకు సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలునిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కందదై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు.శనివారం నాడు చైత్ర మాస పౌర్ణమి కావడంతో శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతాలు సామూహికంగా ఆలయ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈమాసంలో విష్ణు ఆరాధన విశేష పుణ్య ఫలితం దక్కుతుందని అన్నారు.పాల్గొన్న భక్తులందరికీ గోత్రనామాలతో సంకల్పం చెప్పనున్నట్లు తెలిపారు. రామాలయ అన్న ప్రసాద కమిటీ వారిచే ఉచితంగా సామూహిక భోజనాలు మధ్యాహ్నం ఒంటిగంటకు ఉన్నట్లు తెలిపారు నిత్య విష్ణు సహస్ర పారాయణ కమిటీ సభ్యులు, సత్యసాయిసేవాసమితి, రామాలయ భజన మండలి,శ్రీరామ యూత్, రామాలయ మహిళా సభ్యులచే ప్రత్యేకంగా సామూహిక భజనలు ఉన్నాయన్నారు. ఈవ్రతాలలోభక్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనిస్వామివారి కృపాకటాక్షాలు పొందాలని కోరారు.వివరాలకు 9440981253, 9440075238, 9492992056లలో సంప్రదించాలని కోరారు.

# బిజెపిని ఎవరూ ఆపలేరు

**- కాంగ్రెస్ ఎక్కడ ఉందో గుర్తుంచుకోవాలి**

**- బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణలో బిజెపిని ఎవరూ అడ్డుకోలేరని బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో స్పష్టంచేశారు. తెలంగాణలో బిజెపిని అడుగు పెట్టనీయ మన్న సిఎం రేవంత్ రెడ్డి ఇలాఖా పాలమూరులోనే ఎంపి స్థానాన్ని ముఖ్యమంత్రి అయ్యాక గెలుచుకున్న విషయాన్ని మరిచిపోవద్దునీ అన్నారు.అంతేకాకుండా 8 మంది ఎమ్మెల్యేలు,8 మంది ఎంపిలు,ముగ్గురు ఎమ్మెల్సీలను ఇప్పటికే గెలుచుకుని రాష్ట్రంలో సగభాగం బిజెపి కబ్జా చేసిన విషయాన్ని మరిచిపోవద్దు అన్నారు.ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ అధిష్టానంతో మార్కులు కొట్టేద్దామని పచ్చి అబద్ధాలు చెబితే పార్టీ మెచ్చు కుంటుందేమో కానీ రాష్ట్ర ప్రజలు అబద్ధాలను గుర్తిస్తా రనీ అన్నారు.దేశంలో కాంగ్రెస్ ఎక్కడ ఉందో గుర్తుంచుకో వాలని ఎన్ని రాష్ట్రాల్లో అధికా రంలో ఉందో తెలుసుకో వాలని హితవు పలికా రు.ఎవరు ఎన్ని మాట్లాడినా రానున్న రోజుల్లో తెలంగాణ లో ఎగిరేది బిజెపి జెండేనని ఎవరు అడ్డుకోలేరని అన్నారు.

## అర్హులకు ప్రభుత్వ పథకాలు అందుతాయి

## - ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథ కాలు అర్హులందరికీ తప్పకుండా అందుతాయని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం అడ్డాకుల మండల పరిధిలోని గౌరిదేవి పల్లిలో సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభించి భూమి పూజ చేశారు. అనంతరం రామచంద్రపురం లో రూ. రెండు కోట్ల 20 లక్షలతో 44 ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల కోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఐమాస్ట్ లైట్లు ప్రారంభించారు. సాయంత్రం రాచాలలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో మండల, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రలు ప్రారంభం



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల పరిధిలోని నందిమల్ల, ఈర్లదీన్నే గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ రవికుమార్, ఏపిఎం కృష్ణవేణి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ప్రారంభమైన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతులకు కోరారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కోట్ల రూపాయలు విచ్చేసి ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అరవింద్, ఏపిఎం కృష్ణవేణి, ఏ.ఈ. సురేష్, సిసి తిరుపతమ్మ ,బీసన్న, నిజాం ,కాంగ్రెస్ నాయకులు అరుణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసులు తదితరులు రైతులు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ని ఈవీఎంలు భద్రపరిచే గోడౌన్ ను గురువారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయిలో సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు, రవికుమార్, కల్పన తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల కొంగుబంగారం గుడేబల్లూర్ శ్రీ స్వయంభూ పుణ్యక్షేత్రం

**- ఈ నెల 11 నుంచి 19 వరకు స్వయంభూ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం**

**- 12 చైత్ర పౌర్ణమి రోజు స్వామివారి కల్యాణోత్సవం ,13 న మహరథోత్సవం**

**- కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల నుండి వేలాదిగా తరలిరానున్న భక్తులు**







**కృష్ణ మేజర్ న్యూస్ :** భక్తుల కొంగుబంగారంగా గుడేబల్లూర్ క్షేత్రంలోని శ్రీ స్వయంభూవుడుగా స్వామి అశేష పూజలందుకుంటున్నాడు. నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామంలో వెలసిన శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కొలిచిన భక్తాదులకు కొంగు బంగారమై కోరిన కోర్కెలు తీర్చే కోనేటి రాయుడుగా విరాజిల్లుతున్న పుణ్యక్షేత్రంగా వెలుగొందుతోంది. శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వరస్వామి వారి చరిత్ర పూర్వము మాండవ్య మహర్షి తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి శ్రావణమాస బ్రహ్మోత్సవాలలో పాల్గొనాలని వెళుతుండగా మార్గ మధ్యంలో పవిత్రమైన కృష్ణ నది నిండు కుండలా ప్రవహిస్తున్నది. ఋషులు నదిని దాటడం వీలు కాలేదు. అయినప్పటికీ తన తపఃశక్తితో దాటగలడు, కానీ తపఃశక్తిని వృధా చేసుకోవదని తలచి, సుమారు ( 3 కీ.మీ) వెనకకు ప్రయాణమైయ్యారు. ఆ ప్రదేశం పేరు గుండిలారణ్యం. ఈ అరణ్యంలో ఒక కొండ గుహలో శ్రీ వారి దర్శనం కోసం గోర తపస్సు కు కూర్చున్నారు. అలా తపస్సు చేస్తుండగా గుండిలాపురం (ఇప్పటి గుడేబల్లురు గ్రామం) కు చెందిన ఒక గోవు (ఆహారం నిమిత్తం అరణ్యంలోకి వచ్చి ) ఋషి వర్యులకు నోటిలో పాలు పోస్తూ ఉండేది, ఆ గోవుల యజమాని అయిన గొల్ల వారికి ఉదయం ప్రతి రోజు ఆ గోవు పాలు ఇచ్చేది కాదట. అయితే గోవు పాలు ఎక్కడకు పోతున్నాయని ఆలోచనలో పడ్డారు. ఒక రోజు అనుమానం వచ్చి గోవును అనుకరించడం మొదలు పెట్టాడు. ఆ గోవు ఋషికి ఆకలి వేసే సమయానికి ఆ గుహలోకి వెళ్ళింది, అది గమనించిన యాదవుడు తను కూడా వెళ్లాడు. అక్కడ గోవు ఋషి నోటిలో పాలు విడవడం చూసి నివ్వెర బోయి పరుగు పరుగున ఇంటికి వెళ్లి తమ పెద్దవాళ్లకు విషయం వివరించాడు. ఆనంతరం గోపాలురు వచ్చి ముని వార్యులకు నమస్కరించారు. మీరు ఎవరు స్వామి అని అడుగగా ఋషి తన విషయాన్ని పూర్తిగా వివరించాడు. అయితే మీరు ఈ గోవుని చూసినందువల్ల నాకు ఈగోవు పాలివ్వదు.కావున నేనిక్కడ ఉన్నంత కాలం మీరే నాకు సేవలు చెయ్యాలని ఆదేశించారు. అలా ఋషి వర్యులు శ్రావణమాసం నుండి చైత్ర పౌర్ణమి వరకు తపస్సు చెయ్యగా శ్రీవారు భూదేవి సమేతంగా పవిత్రమైన చైత్ర పౌర్ణమి రోజున ప్రత్యక్షమై దర్శనమిచ్చారు. మాండవ్య మీ తపస్సును మెచ్చితిని ఏమి వరం కావాలో కోరుకోమన్నాడు స్వామి. అప్పుడు మాండవ్య ముని వర్యులు స్వామి నాకే వరము వద్దు మీ దర్శనభాగ్యంతో నా జన్మ ధన్యమైయ్యిందన్నారు. అయితే స్వామి వారు ఒప్పుకోలేదు ఏదో ఒక వరం కోరుకోమన్నాడు. అప్పుడు స్వామి స్వామిని ఇక్కడే వెలిస్తే మీకు నిత్యం సేవ చేసే భాగ్యం ప్రజలందరికీ కలుగుతుందని వేడుకున్నాడు. నాకు సేవ చేసిన ఆ యాదవులు ఇప్పటినుంచి నీకు నిత్యం అర్చకులుగా కొలుస్తారని అన్నారు. అప్పుడు స్వామి అక్కడే ఉన్న బండరాయి మీద సతీసమేతంగా స్వయంభూగా లక్ష్మీ వెంకటేశ్వర స్వామిగా వెలిశారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగే అన్ని పూజ కార్యక్రమాలు ఈ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 9 రోజుల పాటు జరుగుతాయని ఆ మహర్షికి స్వామివారు ఆజ్ఞాపించారని పురాణాలలో చెప్పబడింది. కాబట్టి ఆనాటి నుంచి ఈనాటి వరకు గుడేబల్లూర్ గ్రామంలో వెలసిన స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి నిత్యం , ప్రత్యేక పూజలు, ఆరాధన అభిషేకా కార్యక్రమాలతో పాటు బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతూ వస్తున్నాయి. స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం చైత్రమాసంలో జరిగే ఈ బ్రహ్మోత్సవాలు ఈ నెల 11 వ తేదీ శుక్రవారం నుంచి 19 శనివారం వరకు 9 రోజులు పాటు నిర్వహిస్తారు. 11న ఉదయం 7 గంటలకు స్వామి వారిని పల్లకిలో ఊరేగింపు గా పవిత్ర కృష్ణ నదిలో స్వామివారికి పుణ్య స్నానం, స్వామివారికి పంచామృతాభిషేకం, అంకురార్పణ,కలశ స్థాపన, సాయంత్రం ధ్వజారోహణం, మరియు నైవేద్యము,అన్న సంతర్పణం, 12 శనివారం చైత్ర పౌర్ణమి తెల్లవారుజామున 5 గంటలకు ప్రభోత్సవం, స్వామికి పంచామృతాభిషేకం, నైవేద్యము, అఖండ జ్యోతులు (గండాదీపం),10 గంటలకు స్వామివారి కళ్యాణోత్సవము, 11 గంటలకు రతంగహోమము, ప్రత్యేక పూజలు , అదే రోజు రాత్రి 10 గంటలకు యువకులకు రెట్ట పట్లు పోటీలు, 13న తెల్లవారుజామున 5 గంటలకు మహరథోత్సవం, సాయంత్రం పాలఉట్లు కార్యక్రమం, 14 వ తేదీ సోమవారం స్వామి వారిని పల్లకిలో ఊరేగింపు తో కృష్ణ నదిలో అమృత స్నానం,14 నుంచి 18 శుక్రవారం వరకు 5 రోజులు స్వామి వారికి నిత్యం ప్రత్యేక పూజలు,గరుడ, శ్రీ ఆంజనేయ,హంస,గజ,శేష వాహన సేవలు, మధ్యాహ్న 3 గంటలకు సందేప్పురాళ్ళ పోటీలు , 19 న సాయంత్రం స్వామివారికి ఉయ్యాల సేవ అనంతరం అర్చకుల గృహం నందు కళ్యాణ మహోత్సవం. అనంతరం 11 నుంచి 19 వరకు ప్రతి రోజు రాత్రి భజన మండలి వారిచే అఖండ భజన సంకీర్తన కార్యక్రమాలు ఉంటాయని ఆలయ అర్చకులు పేర్కొన్నారు. కావున ఈ ఉత్సవాలకు ప్రత్యేక బస్సులు ,మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ఆంధ్ర తెలంగాణ , సరిహద్దు కర్ణాటక, మహారాష్ట్ర ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారి దర్శనం చేసుకుని, మొక్కులు చెలించుకొని, తీర్థప్రసాదాలు స్వికరించి , స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# శిరసనగండ్ల దేవాలయంలో అంగరంగ వైభవంగా పెద్ద రధోత్సవం

**- రధోత్సవాన్ని తిలకించేందుకు వేలాదిగా తరలివచ్చిన భక్తులు**





**చారకొండ: మేజర్ న్యూస్ :** చారకొండ మండలంలోని సిరసనగండ్ల సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉదయం స్వామివారికి పల్లకి సేవ, అభిషేకం, ఆర్చనాదులు, స్వామివారి అనుసందాన ఆలయాల్లో పూజారులు ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి నాగబలి పూర్ణహుతి, గజసేవ, దోపోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ దేరం రామశర్మ ఈవో స్వర్గం ఆంజనేయులు తెలిపారు. ఇందులో భాగంగా గురువారం వేలాది మంది భక్తుల మధ్య పెద్దరథం (బ్రహ్మోత్సవం) అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా రామనామస్మరణంతో దేవాలయ ప్రాంగణం మార్మోగింది. గురువారం తెల్లవారుజామున ఆలయ చైర్మన్ దేరం రామశర్మ. ఈవో ఆంజనేయులు ఆధ్వర్యంలో పెద్దరథోత్సవాని పూలు, మామిడి తోరణాలతో అలంకరించారు. అందులో స్వామి వారి ఉత్సవ విగ్రహాలను పెట్టి ఆలయ పూజారులు పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ దేరం రామశర్మ కొబ్బరికాయ కొట్టి రాథాన్ని ప్రారంభించారు. భక్తులు జైశ్రీరాం అనుకుంటు శివాలయం, దత్తాత్రేయ, ముక్కిడి పోచమ్మ ఆలయాల సమీపం గుండా ఏకశిలపై ఎత్తైన బండలపై పెద్ద రథాన్ని మళ్లీ దేవాలయం వరకు లాగారు. ఆలయ పూజారులు స్వామి వారి ఉత్సవ మూర్తులను తీసుకొని ఆలయ ముఖ ద్వారం గుండా గర్భగుడిలోకి తీస కెళ్లారు. ఆలయ సమీపంలోని ముక్కిడి పోచమ్మ, శివాలయం. దత్తాత్రేయ, శివాలయం. ఆలయం దిగువ నున్న మైసమ్మ దేవాలయాల్లో భక్తులు పూజలు చేసి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకొన్నారు. ఆలయ సిబ్బంది గుట్ట పడమర దిక్కును ఉన్న అఖండ గుట్టపై గండదీపం వెలంగించడంతో భక్తులు వెళ్లి గండదీపానికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. రథోత్సవం అనంతరం భక్తులు మెట్ల దారి వెంబడి గుట్ట కిందకు దిగివచ్చిరు . ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కల్వకుర్తి డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్ఐ శంషోద్దీన్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనుల చోటు చేసుకోకపోవడంతో పోలీసులు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో ఆలయ మేనేజర్ నిరంజన్, ఆలయ పూజారులు దేరం మురళీదర్ శర్మ, దేరం లక్ష్మణశర్మ, దేరం వేణుశర్మ, దేరం ఆనంద్ శర్మ, దేరం గోపిశర్మ, దేరం బాస్కర్ శర్మ, దేరం ప్రవీణ్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

శుక్రవారం
11 ఏప్రిల్ 2025

## మహనీయుల జయంతి ఉత్సవాల జాతర ను విజయంతం చేయాలి



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుడ్లనర్వ గ్రామంలో బిఎస్పి పార్టీ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవాల జాతర గోడపత్రికను ఆవిష్కరణ చేయడం జరిగింది. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే మరియు బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఈనెల 26వ తేదీన సా ..4 గం..నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మహనీయుల జయంతి ఉత్సవాల జాతర సభ నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షులు పానుగంటి రాంచందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాగర్ కర్నూల్ జిల్లా ఇన్చార్జి బండి పృథ్వీరాజ్ మాట్లాడుతూ బిజెపి,బిఆర్ఎస్ కాంగ్రెస్, పార్టీలు ఒకటే ఎజెండా తో పని చేస్తాయని అన్నారు. బహుజనుల సంక్షేమం, అభివృద్ధి మరియు రాజ్యాధికారం, కొరకు పనిచేసే ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ అని అన్నారు. బహుజనులకు రాజ్యాధికారం కేవలం బిఎస్పి తోనే సాధ్యమని సబ్బండ కులాలు ఏకమై బహుజన రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షులు కళ్యాణ్, మడుపు నాగేష్, నాగరాజు,బీఎస్పీ మండల అధ్యక్షులు పానుగంటి రాంచందర్, బీవీఎఫ్ జిల్లా అధ్యక్షులు వట్టెం వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి వట్టెం శివకృష్ణ, బీఎస్పీ సీనియర్ నాయకులు లేట్ల ప్రశాంత్, లేట్ల శ్రీహరి, కొడిదల రమేష్,భానుప్రకాష్,దయాకర్,అంజి, గుడ్లనర్వ గ్రామ అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు, పెద్ద రాములు, లెట్ల బాలస్వామి,వెంకటయ్య,లు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చేందుకే సన్న బియ్యం పంపిణీ



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని వడ్డేమాన్ లో గురువారం నాలుగు రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణీని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, డిసిసి ఉపాధ్యక్షుడు బంగారి పర్వతాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ పథకం సంక్షేమ పథకాల అమలులో విప్లవాత్మకం సృష్టించిందన్నారు. పేద ప్రజల మనసు దోసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల కడుపు నింపేందుకు పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. సన్నాల సాగుకు రైతులకు అత్యధిక ప్రోత్సాహం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. సన్న బియ్యం పథకాన్ని పేదలంతా వినియోగించుకోవాలి. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ లింగారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆవుల రాములు, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గొల్ల కురుమయ్య, కడారి వెంకటయ్య, కరుణాకర్ రెడ్డి, చిన్న కృష్ణారెడ్డి రేషన్ షాప్ డీలర్ర్లు వేణుగోపాల్, శెట్టి రాజేష్, అబ్బ నరేందర్, పంబ చంద్రకళ, చెన్నయ్య వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వంట గ్యాస్,చమురు ధరలను పెంచి దేశ ప్రజలను వంచించిన ప్రధాని మోడీ

### పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు శారద



**మక్తల్ మేజర్ న్యూస్ వంట గ్యాస్ :** చమురు ధరలను పెంచి దేశ ప్రజలను ప్రధాని మోడీ వంచించారని,పేదలపై పన్నులు పెంచుతు సంపన్నులకు రాయితీలు ఇస్తు నరేంద్ర మోడీ నయా వంచన పాలనచేస్తున్నాడని పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు శారద విమర్శంచారు.గురువారం పట్టణ కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన చమురు ధరలు,వంట గ్యాస్ ధరలకు నిరసనగా తహసిల్దార్ కార్యాలయం ముందు పిఓడబ్ల్యు పివైఎల్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు శారద మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోడీ పదకొండు ఏళ్లుగా సంపన్నులైనా కార్పొరేట్ల కొమ్ముగాస్తు దేశ ప్రజలు ముఖ్యంగా పేదలపై ధరలు,పన్నులు పెంచి వాళ్ల నడ్డి వీరుస్తున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా చమురు-కుడాయి రేట్లు తగ్గిన ఇక్కడ పెట్టుబడిదారుల కు వత్తాసు పలుకుతూ పెట్రోల్ వంట గ్యాస్ ధరలు పెంచడం సిగ్గుచేటు అన్నారు. మతం మత్తులో దేశ ప్రజలను ముంచి తుగ్లక్ ను మించిన మతి లేని పరిపాలన చేస్తున్నాడు అన్నారు. ప్రజల మస్థికాన్ని పక్కదోవపట్టిస్తు దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారన్నారు.ధరలు, నిరుద్యోగం, ఆకలి, పేదరికం, ద్రవ్యోల్బణం లాంటి సమస్యలను పట్టించుకోకుండా, పరిష్కరించకుండ,మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు ఇట్లా ప్రజలను మరింత భారం వేయడం శోచనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు పి వై ఎల్ నాయకులు మహాదేవి, రాములమ్మ, బోయనరసమ్మ,మల్లేష్, గోపాలు, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే, ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతులు, జన జాతరను జయప్రదం చేయండి



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే, ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతులు, జన జాతర నిర్వహించే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా నాయకులు చింతల నాగరాజు , కెవిపిఎస్ మండల నాయకులు మాగాని ప్రశాంత్ లు తెలిపారు. ఈ నెలలో వారి జయంతి కార్యక్రమాలు నందున ఏప్రిల్ను మహనీయుల మా సంఘ పాటించాలని వారు పిలుపునిచ్చారు. గురువారం నాడు ఉప్పునుంతల మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నాగరాజు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న దేశానికి స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు గడిచిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతున్న ఇప్పటికీ కుల వివక్ష, అంటరానితనం కొనసాగుతున్నాయని అన్నారు. ఆర్టికల్ 14, 15 ప్రకారం కుల వివక్ష, అంటరానితనం నేరమని అన్నారు. రాజ్యాంగం ప్రకారం మనుషులంతా సమానమేనని వివరించారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసులు అమలు కావడం లేదని విమర్శించారు. కుల వివక్ష ఎక్కడ ఉంటే అక్కడ కెవిపిఎస్ ఉంటుందన్నారు. ఈనెల 11 నుంచి 14 వరకు పూలే అంబేద్కర్ జనజాతరులను జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం మండల నేతలు బొల్లె బాలయ్య, బొల్లె మహేష్, మహాత్మ జ్యోతిరావు పూలే జన జాతర నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధర పెంపు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఉప్పేర్ నరసింహ



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వైయస్సార్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపవాసం పెట్టుకోవాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో చమురు ధరలు తగ్గితే ఏ దేశంలోనైనా గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గుతాయని కానీ భారతదేశంలో భిన్నంగా ధరలను పెంచుతున్నారని విమర్శించారు నిత్యవసర వస్తువుల ధరలు పెరిగితే ప్రజల ఆదాయం దాని ద్వారా ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుందని అంతిమంగా వస్తు సేవలకు గిరాకీలు పడిపోయి వస్తు సేవలను ఎవరు కొనుగోలు చేయరని చివరకు ఆర్థిక మాంద్యం తాండవిస్తుందని ఇది దేశ భవిష్యత్తుకే ప్రమాదకరమని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజల ఉపాధిని ఆదాయాన్ని పెంచాల్సిన ప్రభుత్వం ఇష్టా రీతిలో గ్యాస్ ఇతర నిత్యవసర వస్తువుల ధరలను పెంచుకుంటూ పోతే వృద్ధిరేటు ఎలా సాధ్యమని ప్రశ్నించారు లబ్ధిదారుల ఖాతాలో వేసే గ్యాస్ సబ్సిడీని కూడా పూర్తిగా తగ్గించారని, ప్రజలు ఐక్యంగా ఉద్యమించకపోతే సబ్సిడీని రద్దు చేసే అవకాశం ఉందని హెచ్చరించారు రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేయాలని అన్నారు ఇప్పటికే ధరూరు మండలంలోని ఏజెన్సీలు నిబంధనలకు విరుద్ధంగా మండల కేంద్రం నుండి గ్రామాలకు గ్యాస్ ను సరఫరా చేస్తే కనీసం సిలిండర్ పై అదనంగా వసూలు చేస్తున్నారని ఇంకా ధరలు పెంచుకుంటూ పోతే ప్రజలు ఏ విధంగా గ్యాస్ ను కొనుగోలు చేస్తారని ప్రశ్నించారు పెరిగిన గ్యాస్ ధర వల్ల అదనంగా భారం పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని ఉపసంహరించుకొవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు దేవదాస్ మేకల నరసింహులు, మోష, రాముడు, ప్రవీణ్, నరసింహ వినయ్, ఆంజనేయులు,తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతినీ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లాలో 12వ తేదీన హనుమాన్ జయంతిని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని జిల్లా ఎస్పి యోగేష్ గౌతం కోరారు.హనుమాన్ జయంతి పురస్కరించుకొని జిల్లా పరిధిలోని అన్ని మండలా లకు చెందిన ఉత్సవ కమిటీ సభ్యులను, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ హిందూ మత పెద్దలతో గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో శాంతి సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఉత్సవ కమిటీ సభ్యులతో మాట్లాడి వారి సలహాలు సూచనలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నారాయ ణపేట జిల్లాలో హనుమాన్ జయంతి శోభాయాత్రలు శాంతియుతంగా నిర్వహించు కోవాలని అందుకు పోలీసు శాఖ నుండి పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. శోభాయాత్ర సమయంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు కచ్చితంగా వాలంటీర్స్ ఏర్పాటు చేసుకు ని ప్రజలకు, భక్తులకు ఎలాం టి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ముందుగా జిల్లా పరిధిలో ఎక్కడ శోభ యాత్ర నిర్వహించిన పోలీస్ పర్మిషన్, (సమాచారం) తో నిర్వహించుకోవాలని అందుకు తగిన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే పెద్దలు, చిన్న పిల్లల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని పెద్ద సౌండ్ వచ్చే డీజే లను అనుమతించేది లేదని లౌడ్ స్పీకర్లను, బ్యాండ్, డోలు లను ఉపయోగించుకోవాలని ఎస్పీ సూచించారు. అలాగే సోషల్ మీడియాలో ఒక మతాన్ని కించపరుస్తూ పోస్టు లు చేయరాదని ఎవరికి ఎలాంటి సమాచారం తెలిసిన వెంటనే తప్పనిసరిగా సంబంధిత లోకల్ పోలీసులకు, డయల్100 కి సమాచారం ఇవ్వాలని వాటిని వెంటనే పరిష్కరిం చడంజరుగుతుందని తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యుల సూచనల మేరకు కలెక్టర్ పర్మిషన్ తో హనుమాన్ జయంతి రోజు వైన్ షాపులు బంద్ చేయడానికి చూస్తామని తెలిపారు. ప్రజలంతా కులమతాలకతీతంగా తమ పండుగలనుశాంతియుతంగా జరుపుకోవాలని అందుకు పోలీస్ వారి పూర్తి సహకారం ఉంటుందని , ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ శాఖకు పూర్తిగా సహకరించాలనీ కోరారు..ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ లు రాజేందర్ రెడ్డి, సైదులు, బిజెపి జిల్లా అధ్య క్షుడు సత్య యాదవ్, విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ రాంబాబు, నందు నమాజి, ప్రవీణ్, కన్న శివ కుమార్, మురళీ బట్టడ్, పోష ల్ వినోద్, వివిధ మండలాల నుండి విశ్వవిందు పరిషత్, బజరంగ్ దళ్ అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

## పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని రాస్తారోకో




**అమరచింత, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డిజిల్ వంట గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ గురువారం అమరచింత మండల కేంద్రంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ సిపిఐ (ఎమ్. ఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ నాయకులు సి. రాజు. మండల కార్యదర్శి కె. రాజన్న లు మాట్లాడుతూ ఇతర దేశాల్లో పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు తగ్గిస్తున్న మన దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి పడుతూ ధరలను విపరీతంగా పెంచుతూ సామాన్య ప్రజలపై భారం మోపుతున్నారని ఆందోళన చెందారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించకుండా ప్రభుత్వాలు రైతులకు అనేక రకాలుగా నష్టం చేసే విధంగా పరిపాలన సాగిస్తున్నారని వారు విచారం వ్యక్తం చేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఆ హామీలను విస్మరించాలని ప్రభుత్వంపై వారు ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ పార్టీ నాయకులు సామెల్, కురుమన్న, ప్రేమ రత్నం, భక్తరాజ్, విజయ్, జిలాని, భీమన్న, నాగరాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పెంచిన సిలిండర్ గ్యాస్ ధరలను తగ్గించాలి : సిపిఎం డిమాండ్



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం పెంచన్న సిలిండర్ గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో గురువారం అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం నర్సాయిపల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజీలు, సిలిండర్ గ్యాస్ ధరలను తగ్గించాలని కట్టెల పొయ్యి పైనే వంట చేస్తూ ఖాళీ సిలిండర్లతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి శంకర్ నాయక్ మాట్లాడుతూ. 2014లో నరేంద్ర మోడీ అధికారంలోకి రాకముందు సిలిండర్ ధర 405 రూపాయలు ఉంటే ఈరోజు నాటికి 930 రూపాయలకు ధర ఎగబాకిందని సిలిండర్లు కొని తెచ్చుకొని వంట చేసుకునే పరిస్థితి పేదోడికి లేకుండా చేస్తున్నాడని దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పెంచన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బాలు, నాయకులు శ్రీరామ్, కృష్ణ,లక్ష్మణ్, మహిళలు లక్ష్మీ, నీలా, శాంత, తదితరులు ఉన్నారు.

## నకిలీ ప్రత్తి విత్తనాలు పట్టివేత



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని లంకాల గ్రామ శివారులోని నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్, పోలీస్, అగ్రికల్చర్ ఆఫీసర్స్ కలిసి రైడ్ చేయగా లంకాల గ్రామానికి చెందిన కుర్వ బస్వారాజు పొలంలో గల షెడు లో 5 సంచులు (2 క్వింటాస్) లూస్ ప్రత్తి విత్తనాలు పట్టుబడినట్లు అగ్రికల్చర్ ఆఫీసర్ అఖిలారెడ్డి మరియు ఎస్సై కురుమయ్య తెలిపారు. నకిలీ పత్తి విత్తనాలను నర్వ మండల అగ్రికల్చర్ ఆఫీసర్ అఖిల రెడ్డి పంచనామా చేసి పిర్యాది ఇవ్వగా, కేసు నమోదు చెయ్యడం జరిగింది అని ఎస్సై కురుమయ్య తెలిపారు.

## ఆటో డ్రైవర్ రాము కుటుంబానికి ఆర్థిక సహాయం



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో ఆటో డ్రైవర్ రాము మృతి చెందడంతో భగత్ సింగ్ ఆటో యూనియన్ సభ్యులు రాము ప్రార్థిక దేహానికి పూలమాలవేసి సంతాపం తెలియజేశారు. మృతుని కుటుంబానికి భగత్ సింగ్ ఆటో యూనియన్ తరపున 5000 రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పూజారి శ్రీరామ్. గువ్వల పల్లి కొండన్న.టప్ప కృష్ణయ్య.గోవర్ధన్.దూడం రాఘవేందర్.నీరటి అంజనేయులు.కరెంట్ భాస్కర్ తదితరులు డ్రైవర్లు పాల్గొన్నారు.

## పోషకాలు కలిగిన ఆహారంతోనే ఆరోగ్యం. అంగన్వాడి టీచర్ అలివేలు.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పోషకాలు కలిగిన ఆహారంతోనే మంచి ఆరోగ్యం లభిస్తుందని అంగన్వాడీ టీచర్ అలివేలు అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ అంగన్వాడి కేంద్రంలో పోషక మాసం, అన్న ప్రసన కార్యక్రమం తల్లులు, పిల్లల సమక్షంలో నిర్వహించారు, ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ అలివేలు మాట్లాడుతూ పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని, ఆకుకూరలు, పాలు, గ్రుడ్డు, చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు, చిన్నారులకు తల్లిపాలే శ్రేయస్కారమని తప్పనిసరిగా తల్లిపాలే పట్టించాలన్నారు, గర్భిణీలు, చిన్నారులకు మంచి పోషకాహారం అందిస్తేనే పిల్లల ఎదుగుదల ఉంటుందన్నారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, చిన్నారుల తల్లులు, చిన్నారులు తదితరులు ఉన్నారు.

## పలు వివాహ మరియు నిఖా వేడుకలకు హాజరైన గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గం గట్టు మండలం పరిధిలోని వివిధ గ్రామంలో జరిగిన పలు వివాహ వేడుకలకు మరియు అయిజ మండలం సంకాపురం గ్రామంలో జరిగిన నిఖా వేడుకకు హాజరై,నూతన వధూవరులను అక్షింతలు వేసి, ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట,నూర్ పాషా, రాజు నాయుడు,మాజీ సర్పంచ్ సామేలు,బజారి, తిమ్మప్ప, కొత్తొడ్డి సోమయ్య, వీరన్న గౌడ్,మాల తిమ్మప్ప, ఎస్ రాజు, ముని, సిద్ధు, ఆంజనేయులు ,మరియు తదితరులు ఉన్నారు.

## మృతి చెందిన రాములు కుటుంబాన్నీ పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరం బుచ్చిరెడ్డి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండలం పరిధిలోనిపెద్దూరు గ్రామంలో ఎరుకలి రాములు ఆకస్మికంగా అనారోగ్యంతో మరణించినారు ఈ గ్రామ కాంగ్రెస్ నాయకుడు బీరం బుచ్చిరెడ్డి పరామర్శించి.రూ. 5000/ ఆర్థిక సహాయం చేసినారు కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు వీరితోపాటు కాంగ్రెస్ నాయకులు జక్కు గోవర్ధన్ రెడ్డి బొల్లం శ్రీనివాస్ రెడ్డి పందెం తిరుపతిరెడ్డి మురళీధర్ రెడ్డి పబ్బాల సైదులు ఎరుకలి బొందయ్య ఎండి రహీం కుటుంబానికి భరోసా కల్పించి పరామర్శించినారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం. మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ తెలిపారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని సంజాపూర్ రేషన్ దుఖాణంలో స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకం పేద ప్రజలకు వరం లాంటిదన్నారు, నిరుపేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పథకానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షపాతి ప్రభుత్వమని మరోసారి రుజువు చేసిందన్నారు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆనందకుమార్ కోరారు, ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, పుస్తకాల రాహుల్, చిత్తరి శ్రీను, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, లబ్ధిదారులు, సంజాపూరు ప్రజలు తదితరులు ఉన్నారు.

## ఘనంగా గోపిరెడ్డి సుధాకర్ రెడ్డి వర్ధంతి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని ఎల్లికల్ చౌరస్తాలో గురువారం మాజీ ఎంపిటిసి గోపిరెడ్డి సుధాకర్ రెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ స్థానిక నాయకులతో కలిసి సుధాకర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, పసుల సుదర్శన్ రెడ్డి, జిల్లెల్ల రాములు, శ్రీధర్ రెడ్డి, గోరటి శ్రీను, షాన్ వాజ్ ఖాన్, రామ్ పర్వతాలు, చంద్రకాంత్ రెడ్డి, బృంగి ప్రవీణ్, రమ కాంత్ రెడ్డి, భీమ్ రెడ్డి, జమ్మల శ్రీకాంత్, రామకృష్ణ, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, రవి గౌడ్, తదితరులు ఉన్నారు.

## పాటల సిడి ఆవిష్కరణ



**బిజినాపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కోడుపర్తి గ్రామానికి చెందిన విజయకాంత్ అనే గాయకుడు రాసినటువంటి జగతిలో జ్యోతులు అనే పాటల సిడిని బుధవారం జరిగినటువంటి మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ ఖాసిం జాజాల శ్రీనివాస్ గౌడ్ చేతులమీదుగా ఆవిష్కరించారు జగతిలో జ్యోతులు అనే పాటల సీడీ చాలా అద్భుతంగా రాశాడని విజయ్ కాంతును అభినందించారు ఈ కార్యక్రమంలో మంగి విజయ్ గంగనమోని కురుమయ్య కొత్తపల్లి శివకుమార్ జయప్రకాష్ బోనాసి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల పరిధిలోని పలికేపాడు గ్రామ శివారులో ఉన్న చెరువులో పెద్ద చిన్న రాములు మునిగి మృతి చెందినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన మిద్దె చిన్న రాములు (45) వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు అయితే ఈ నెల 8వ తేదీన మధ్యాహ్నం మృతుడు చిన్న రాములు పొలం దగ్గరికి వెళ్లి వస్తానని భార్యతో చెప్పి వెళ్లిపోయాడు సాయంత్రం అయినప్పటికీ ఇంటికి రాకపోవడంతో అక్కడనే పొలం దగ్గర ఉన్నారని మరుసటి రోజు ఉదయం ఇంటికి రాకపోయేసరికి అనుమానం వచ్చి పొలం దగ్గరికి వెళ్లి చూడగా పొలానికి దగ్గరగా ఉన్న చెరువు వెనుక భాగంలో చెప్పులు బీడీ కట్ట కల్పించాయి అనుమానంతో చెరువులో వెతకగా ఆచూకీ దొరకలేదు అయితే గురువారం ఉదయం చెరువులో పైకి తేలి ఉండడం గమనించి శవాన్ని పైకి తీసుకొచ్చారు మృతుడికి అప్పుడప్పుడు ఫిట్స్ వచ్చేవని దీంతో చెరువులో మునిగి చనిపోయి ఉంటాడని భార్య మిద్దె మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు మృతునికి కూతురు కుమారుడు ఉన్నారని తెలిపారు.

ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** నాన్ చెరువు గ్రామపంచాయతీ లోని మెత్తగడ్డ తండాకి చెందిన నేనవత్ లక్ష్మణ్ నాయక్ కూతురు ఉమాదేవి వివాహానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.బిఆర్ఎస్ పార్టీ నాయకులు,అభిమన్యు యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## రామచంద్రాపూర్ లో కాంగ్రెస్ నాయకుల ప్రతిజ్ఞ



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల పరిధిలోని తిమ్మాపల్లి తండా, రామచంద్రపురం లో గురువారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జై బాపు, జై భీమ్, జై సన్విధాన్ పాదయాత్రలో భాగంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించి ప్రతి ఒక్క పౌరుడు రాజ్యాంగాన్ని కాపాడి సత్యము, అహింస భావాలను పాటిస్తూ మహాత్మా గాంధీ, అంబేద్కర్ ఆలోచన విధానాలని ఆచరించి సమ సమాజ నిర్మాణ కోసం పాటుపడాలని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం తిమ్మాయపల్లి లో వరి కొనుగోలు కేంద్రాన్ని నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సాక్షి వీరేష్ జన్మదిన వేడుకలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** సీనియర్ జర్నలిస్ట్ సాక్షి వీరేష్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో పలువురు నాయకులు,జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల పలువురు నాయకులు, అధికారులు, అభిమానులు వీరేష్ చేత,కేక్ కటింగ్ చేయించి, శాలువాలు, పుష్పగుచ్చాలతో, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసి సెక్రెటరీ బంగ్లా రవీందర్ రెడ్డి,నవాబుపేట్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, నమస్తే తెలంగాణ రిపోర్టర్ వెంకట్రాములు,ఈనాడు రిపోర్టర్ చిన్నయ్య, తెలంగాణ మత్స్యశాఖ జనరల్ సెక్రెటరీ కోట్ల రాజేష్,ఆంధ్రజ్యోతి రిపోర్టర్ వెంకటయ్య, ఆంధ్రప్రభ రిపోర్టర్ రాఘవేంద్ర చారి,సూర్య రిపోర్టర్ కుమార్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన జమల్ పూర్ మాజీ సర్పంచ్ భీమయ్య గృహప్రవేశానికి మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేను జమాల్పూర్ మాజీ సర్పంచ్ శాల్వాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య. ఖాజీపురం మాజీ సర్పంచ్ కల్వన బచ్చిరెడ్డి, మాజీ జెడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, గోవర్ధన్ గౌడ్, శివ గౌడ్ ,కృష్ణ గౌడు, లక్ష్మీనారాయణ గౌడ్ ,ఆంజనేయులు ,సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సింగిల్ విండో శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కోయిల్ కొండ మేజర్ న్యూస్:** కోయిలకొండ మండలం మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు టిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి తో కలిసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డితో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య , మాజీ జెడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు బచ్చిరెడ్డి, నారాయణ గౌడ్ లక్ష్మీనారాయణ గౌడ్ , రాజా వర్ధన్ రెడ్డి ,అంజనేయులు, గోవర్ధన్ గౌడ్ ,శివ గౌడ్, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
11 ఏప్రిల్ 2025

## పీ యూలో బంద్ ప్రశాంతం

### - తరగతులు బహిష్కరించిన అధ్యాపకులు



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ ఒప్పంద అధ్యాపకులు యూనివర్సిటీ అధ్యాపకులను అక్రమంగా అరెస్ట్ చేసినందుకు నిరసనగా గురువారం తరగతులు బహిస్కరించి, ఆందోళన నిర్వహించారు. సంఘం నాయకులు బుధవారం ఉన్నత విద్య మండలి కార్యక్రమానికి బయలు దేరుతున్న అక్రమంగా అరెస్టు చేసి, నిర్బంధం నిర్బంధించడం ప్రజాస్వామ్యంలో తగదని, యూనివర్సిటీ ఓపెన్ అధ్యాపకులను వెంటనే క్రమ వర్గీకరించాలని, జీవో నెంబర్ 21 వెనక్కి తీసుకోవాలని, అన్నారు.ప్రజాస్వాంబిక దేశంలో న్యాయమైన ఒప్పంద్యాపకుల డిమాండ్ ని వెంటనే అమలుపరచాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ అర్జున్ కుమార్, డాక్టర్ సిద్ధారెడ్డి, డాక్టర్ పర్వతాలు ,డాక్టర్ సుదర్శన్ రెడ్డి ,డాక్టర్ వెంకటేష్ ,డాక్టర్ రవికుమార్ ,డాక్టర్ ప్రదీప్ ,డాక్టర్, డాక్టర్ విజయభాస్కర్ ,డాక్టర్ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కమాటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట ఆహ్వాన పత్రికను కలెక్టర్‌కి అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు



**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని పాత బజార్ దగ్గర శ్రీశ్రీ దక్షిణ కాళికాంబ సమేత కమటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టకు కలెక్టర్ కి ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు బి పరశురామ్ మాట్లాడుతూ 14 తారీకు నుండి 16 తారీకు వరకు జరుగు విగ్రహ ప్రతిష్టలకు ఆహ్వాన పత్రికలను కలెక్టర్ గారికీ ఎస్పి కి అదనపు కలెక్టర్ కి లోకల్ బాడీ అదనపు కలెక్టర్ కి డిఎస్పి కి ఆర్డిఓకి సిఐ కి ఎమ్మార్వో కి మున్సిపల్ కమిషనర్ కి పట్టణ ఎస్ఐ కి రూరల్ ఎస్సై గారికి ఆహ్వాన పత్రికను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు జి నగేష్ బి పరశురాం ఎం వెంకటేష్ ఎం రవి బి కొండన్న బి వెంకటేష్ ఎం రాజు ఎస్మునికుమార్ రవి గౌడ్అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## పియులో జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు నిర్వహించండి

### - విసికి విన్నవించిన బిసి విద్యార్థి సంఘం



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం సభ్యులు పాలమూరు యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్ మరియు రిజిస్టర్ ఆచార్య రమేష్ బాబు లను గురువారం కలిసి ఏప్రిల్ 11 తేదీన జరిగే బడుగు బలహీన వర్గల ఆశాజ్యోతి అయిన మహాత్మ జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలను గురించి మాట్లాడారు.వారు సానుకూలంగా స్పందించి బీసీ సెల్ ద్వారా కార్యక్రమాన్ని నిర్వహిస్తాము అని తెలిపారన్నారు.విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని మహాత్మ జ్యోతిరావు పూలే వంటి ఆదర్శ నాయకుల యొక్క జీవిత చరిత్రలను విద్యార్థులు తెలుసుకోవాలని వారు సూచించిన మార్గంలో నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ డైరెక్టర్ ప్రవీణ మేడం, ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ కుమారస్వామి సార్, అదేవిధంగా పీజీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ కృష్ణయ్య సార్ , బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు సాయప్ప ,ముఖ్య నాయకులు మచందర్ మరియు సాయిబాబు మొదలైన వారు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ఫ్రీ - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి




**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కు మన ఇసుక వాహనం ద్వారా ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో తహాశీల్దార్, పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కు ఇసుక సరఫరా,రెండు పడక గదుల లబ్ధిదారులకు కేటాయింపు,రేషన్ కార్డుల దరఖాస్తుల వెరిఫికేషన్, సి.ఎం.ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం తదితర అంశాలను సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామం లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కు లబ్దిదారులకు కావలసిన ఉచిత ఇసుక సరఫరా సంబంధిత పంచాయతీ కార్యదర్శి ధ్రువీకరించి తహాశీల్దార్ కు ఇసుక సరఫరా కేటాయింపు కు పంపించాలని అన్నారు. జిల్లాలో మన ఇసుక వాహనం ద్వారా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంకు ఉచిత ఇసుక సరఫరా ప్రధానంగా సి.సి.కుంట మండలం నెల్లికొండి,చిన్న వడ్డే మాన్,అప్పంపల్లి,గూడూరు,మూసా పేట మండలం పోల్కం పల్లి, అడ్డాకుల మండలం కన్మ నూరు,ఫోన్ కల్,రాచర్ల రీచ్ ల నుండి ఉచిత ఇసుక సరఫరా చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు రెవెన్యూ,పోలీస్ అధికారులు సమన్వయం తో పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా ఫిల్టర్ ఇసుక తయారీ అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో రేషన్ కార్డుల కు వచ్చిన దరఖాస్తులను వెరిఫికేషన్ నిర్వహించాలని అన్నారు. డబుల్ బెడ్ రూం లు ఇంకా కేటాయించని వాటికి లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని తహాశీల్దార్ల కు సూచించారు. సి.ఎం.ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యత నిచ్చి పరిష్కరించాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,అదనపు ఎస్.పి.రాములు,గనుల శాఖ సహాయ సంచాలకులు జి.సంజయ్ కుమార్,గద్వాల గనుల శాఖ సహాయ సంచాలకులు బి.వెంకట రమణ, అర్.డి. ఓ నవీన్,గృహ నిర్మాణ శాఖ పి.డి.వైద్యం భాస్కర్,జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్




**గద్వాల మేజర్ న్యూస్:** ఐడీఓసీ సమావేశ హాల్ నందు ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టే పనులపై గద్వాల్ నియోజకవర్గ అధికారుల కోసం నిర్వహించిన జిల్లా స్థాయి ఒకరోజు అవగాహన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఉపాధి హామీ పనులను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో ఉన్నామని ఉపాధి హామీ పథకం పనులు పెద్దఎత్తున చేపట్టేందుకు కూలీలను మొబలైజ్ చేయాలని, వందరోజుల పని దినాలు కల్పించాలని సూచించారు. కూలి రేటు రూ.300 నుంచి రూ.307లకు పెంచినట్లు తెలిపారు. డిమాండ్ కు తగినట్లు పనులు జరిగేలా కార్యాచరణ తయారు చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద నిర్వహించే ఏడు రిజిస్టర్‌లను కచ్చితంగా తమ వద్ద ఉంచుకోవాలని, ఈనెల 20వ తేదీ నుండి క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు అట్టి రిజిస్టర్లను పరిశీలించడం జరుగుతుందన్నారు. రిజిస్టర్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని, అర్హులైన వారికి మాత్రమే ఎంపిక చేయాలని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణకు ఈనెల 30 వరకు అవకాశం ఉన్నందున ఎక్కువ దరఖాస్తులను పరిష్కరించే విధంగా చర్య చేపట్టి దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. ప్రజలకు వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి గ్రామంలో నీటి వనరుల స్థితిని సమీక్షించి, అవసరమైతే బోర్లు, ట్యాంకర్లు, ఇతర ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా తాగునీరు నిరంతరంగా అందించాలన్నారు. బోర్లు, మోటార్లు అన్ని పనిచేసే విధంగా అవసరమైన రిపేర్లు వెంటనే చేపట్టాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం కార్యక్రమాన్ని యువత అభివృద్ధికి ప్రభావవంతంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ పథకం కింద ఏప్రిల్ 14 వరకు దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు. జిల్లాలోని గట్టు, కేటుదొడ్డి, మల్దకల్ మండలాల్లో బాల్య వివాహాల సమస్యలు ఎక్కువగా వస్తున్నందున, ఇలాంటి సమస్యలను పరిష్కరించేందుకు గ్రామ కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించి నిర్మూలన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఇంచార్జ్ డీపీఓ నాగేంద్రం, ఎంపీడీఓలు, ఎంపిఓలు, ఏపీఒలు, పంచాయితీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో నిందితునికి జైలు శిక్ష, జరిమానా విధింపు -జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కోర్టులో పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న టాప్ప భాను అనే వ్యక్తి పై నేరము నిరూపన అయినందున జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ నిందితుడికి 26 సంవత్సరాల, 06 నెలల కఠిన కారాగార జైలు శిక్షతోపాటు 8000/- రూపాయల జరిమన విధించడం జరిగిందని మరియు బాధితురాలికి ప్రభుత్వం నుండి 05 లక్షల రూపాయల పరిహారం ఇవ్వాలని సూచించారు అని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ధన్వాడ మండలానికి చెందిన మైనర్ బాలికను టాప్ప భాను( 23) ధన్వాడ మండలానికి చెందిన ఫిర్యాదురాలుకు ముగ్గురు కూతుర్లు ఉండగా రెండో కూతురు, చిన్న కూతురు ఇద్దరు కలిసి ధన్వాడ సంత బజారుకి చెప్పులు తీసుకోవడానికి వెళ్ళి కొంత సమయానికి చిన్న కూతురు ఒక్కతే తిరిగి ఇంటికి రాగా అక్క ఎక్కడికి వెళ్లిందని అడగగా ఎవరో ఒక అతను వచ్చి అక్కను బలవంతంగా ఎక్కడికో లాక్కెళ్లాడని తెలిపింది. మేమంతా చుట్టుపక్కల వెతకగా ఎక్కడ మా రెండో కూతురు కనపడలేదని అయితే 2024 మార్చ్ 7 న మధ్యానం 03 గంటల ప్రాంతంలో ఇంటికి రాగా ఆమెను ఎక్కడికి వెళ్లావు అని అడగగా టాప్పా భాను అనే వ్యక్తి నేను, చెల్లి ఇద్దరం చెప్పులు తీసుకుంటుండగా అతను వచ్చి నన్ను బలవంతంగా నా చేయి పట్టుకుని లాక్కెళ్ళి పక్కనే ఉన్న పాడుబడిన ఇంట్లో బంధించి ఎవరికైనా చెబితే చంపుతానని బెదిరించి నిర్బంధించినాడు. ఆ రాత్రి అనేకసార్లు శారీరకంగా బలవంతంగా కలిసినాడని తెలిపింది. నా కూతుర్ని బలవంతంగా లాక్కెళ్ళి, శారీరకంగా అనుభవించిన అట్టి వ్యక్తిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ధన్వాడ పోలీస్ స్టేషన్లో బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు ధన్వాడ ఎస్సై రమేష్ కేసు నమోదు చేయగా, సిఐ రాజేందర్ రెడ్డి ఇన్వెస్టిగేషన్ చేసి కోర్టులో చార్జిషీట్ నమోదు చేయడం జరిగిందని తెలిపారు. డిఎస్పి లింగయ్య సూచనల మేరకు సిఐ రాజేందర్ రెడ్డి, ఎస్ఐ రమేష్ ల ఆదేశాల మేరకు కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ కృష్ణయ్య గౌడ్, సి డి ఓ లు అరవింద్ కుమార్, హెచ్ జి హనుమంతులు కోర్టులో సాక్షులను క్రమ పద్ధతిలో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప కోర్టులో వాదనలు వినిపించగా నేరస్తునిపై నేరము నిరూపన అయినందున గురువారం రోజు జిల్లా ప్రధాన న్యాయమూర్తి నేరస్తునికి శిక్ష ఖరారు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ను, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ మరియు కోర్టు డ్యూటీ అధికారులను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## అమ్మాయిలను వేధిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు : - షి టీమ్ పోలీసులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని శ్రీ దత్త బృందావన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ కళాశాలలో విద్యార్థులకు పలు గురువారం రోజు సామాజిక అంశాలు అయినా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, పోటీ పరీక్షల గురించి, లీడర్షిప్ లక్షణాలు తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు మాట్లాడుతూ... కళాశాలలో ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కాలేజీల్లో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వల్ల విద్యార్థులు భయంతో సూసైడ్ చేసుకునే అవకాశాలుంటాయి కాబట్టి అలాంటి వాటికి దూరంగా ఉండాలని, చాలా మంది విద్యార్థులు చదువులు మధ్యలో ఆపేయడం జరుగుతుంది. ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే పేట షీ టీం సెల్ నంబర్ 8712670398 కి సమాచారం ఇవ్వాలని కోరారు. ఆటలు ఆడడం వల్ల లీడర్షిప్ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరు లీడర్షిప్ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య, జ్యోతి, కవిత, లెక్చరర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మృతి

## - పార్టీకి తీరని లోటు : ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి



**దామర్ గిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆశన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కుదుముల నరేష్ రెడ్డి వయస్సు 36 సంవత్సరాలు గుండెపోటు తో మరణించడం జరిగింది. రోజు లాగే గురువారం ఉదయం పొలానికి వెళ్లి పాలు పితుక్కొని తిరిగి ఇంటికి చేరి స్నానం చేసిన కొద్దిసేపటికే చెమటలు పడుతున్నాయి అని, తన సోదరుడు తో చెప్పగా వెంటనే హుటాహుటిన మద్దూరు ఆసుపత్రికి తరలించారు.అక్కడ వైద్యులు పరీక్షించి మెరుగైన చికిత్స కోసం నారాయణ పేట పట్టణానికి తరలించారు.అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మరణించినట్లు నిర్ధారించారు.కాంగ్రెస్ కార్యకర్తగా చురుకుగా ఉంటూ , పార్టీ కార్యక్రమాలలో పాల్గొంటూ ,పార్టీ కి ఎనలేని సేవ చేస్తూ గుండే పోటుతో మరణించడం గ్రామానికి, కుటుంబానికి తీరని లోటు అని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన స్థానిక శాసన సభ్యురాలు శ్రీమతి డా”చిట్టెం పర్ణిక రెడ్డి, మరియు మాజీ డీ సి సి అధ్యక్షులు కుంభం శివ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేష్ రెడ్డి ఆత్మ కు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యంతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# విద్యార్థుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి : ఎస్సై నరేష్ కుమార్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** వేసవి సెలవుల్లో విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు విద్యార్థులకు పరీక్షలు ముగిస్తున్న సమయంలో వేసవి సెలవుల్లో ఈత నేర్చుకోవడానికి దగ్గర్లో ఉన్న కుంటలు చెరువులు బావులలో ముందస్తు జాగ్రత్త తీసుకోకుండా ఈతపడుతూ ప్రమాదాన్ని కొనితెచ్చుకుం టారని ఈ విషయంపై ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని ఈత నేర్చుకుంటున్న విద్యార్థులు వారు తల్లిదండ్రుల సహాయంతో అనుభవ ఉన్న యువకుల సహాయంతో ఈత నేర్చుకోవాలని సూచించారు ముఖ్యంగా తల్లిదండ్రులు విద్యార్థుల పైన ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు అంతేకా కుండా ఎండాకాలంలో వడదెబ్బ కొట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని చేపలు వేటకు వెళ్లేవారు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ తెలిపారు.

# ఫిట్స్ తో వృద్ధుడు మృతి

**గోపాలపేట మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి చెందిన పూటీల మాసయ్య(74) బస్టాండ్ దగ్గర ఉన్న కటింగ్ షాప్ కు సేవింగ్ చేయించుకోవడానికి వచ్చి అకస్మాత్తుగా ఫిట్స్ వచ్చి కిందకి పడిపోయి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# సన్న బియ్యం ప్రారంభించిన తహశీల్దార్



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆలంపల్లి గ్రామంలో గురువారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తహశీల్దార్ వెంకటేష్ ప్రారంభించారు. ఆనంతరం లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని ఆయన పంపిణీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకం అర్హులైన ప్రతి రేషన్ కార్డుదారులకు అందించడం జరుగుతుందని తహశీల్దార్ పేర్కొన్నారు. ఆనంతరం మండల తహశీల్దార్ ను, మండల నాయకుల ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మదన్ మోహన్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్, యువజన కాంగ్రెస్ నాయకులు పల్లె సురేష్,రేషన్ డీలర్ శివరాజు, మారెప్ప, సౌరప్ప ,సురేష్ ,గౌరప్ప సాకీరప్ప,తేజ, అంజప్ప,లబ్ధిదారులు ,మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డిఎంఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులను కల్పించాలి



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల కేంద్రంలోని దేశాయి మురళీధర్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ప్రాథమిక హాస్పటల్ లో కనీస వసతులను కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం బీజేవైఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షురాలు మంగళ లావణ్య, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ఎం. సుధీర్ మాట్లాడుతూ ఇటీవల అమరచింతలోని డిఎంఆర్ ప్రభుత్వ ఆసుపత్రికి రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సందర్శించి హాస్పిటల్ ప్రైమరీ హెల్త్ సెంటర్ గా అప్గ్రేడ్ చేస్తామని ఇప్పటివరకు ఆ హెల్త్ సెంటర్ ను పట్టించుకోవడంలేదని విమర్శించారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి ప్రకృతి కోసం వచ్చిన మహిళల, శిశువుల మరణాలకు కారణమవుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైద్యం రంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ పాలన సాగిస్తుందని విమర్శించారు. మండల పరిధిలోని చంద్రఘడ్ గ్రామానికి చెందిన అనిత అనే గర్భిణీ స్త్రీ ప్రభుత్వ ఆసుపత్రికి ప్రసవం కోసం వెళితే నిర్లక్ష్యంగా వైద్యులు ప్రవర్తించాలని వారు ఆరోపించారు. వైద్యులు ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన అక్కడి వైద్యులు కూడా ఆ గర్భిణీ స్త్రీని ఏమాత్రం పట్టించుకోకుండా పోయారని వారు వాపోయారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఏమాత్రం కనీస వసతులు లేకపోవడంతో గర్భిణీ స్త్రీలకు గ్యారెంటీ లేకుండా పోయిందని వారు ఆందోళన చెందారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అమరచింత మున్సిపాలిటీ లోని ఆసుపత్రిలో కనీస వసతులు కల్పించి రెగ్యులర్గా వైద్యులను ఉండేటట్లు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే అనిత కుటుంబానికి న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బీట్లీ రాజశేఖర్, మంగ హరికృష్ణ, అశోక్, మంగ అంజి, సాయి, శివ, రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ పోస్ట్ పై రాద్ధాంతం సరికాదు -ఉపాధ్యాయ సంఘాల జేఏసీ



**పాలమూరు మేజర్ న్యూస్ :** పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ పోస్ట్ పై ప్రభుత్వ మేనేజ్మెంట్ ఉపాధ్యాయ సంఘం స్వార్థ ప్రయోజనాల కోసం, ఉద్దేశపూర్వకంగా ఎప్పుడు లేని సమస్యల సృష్టించి రాద్ధాంతం చేయడం సరికాదని ఉపాధ్యాయ సంఘాల జేఏసీ ప్రతినిధులు విమర్శించారు. జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ పోస్ట్ కు స్కూల్ అసిస్టెంట్ స్థాయి ఏ మేనేజ్మెంట్ ఉపాధ్యాయుడైన అర్హుడేనని దీన్ని పక్కదారి పట్టిస్తూ రాద్ధాంతం సృష్టించడం సరైనది కాదని జిల్లాలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక గురువారం రాజీవ్ విద్యా మిషన్ మీటింగ్ హాల్లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి రాద్ధాంతానికి స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. మెట్టుగడ్డలోని ఆర్ వి ఎం మీటింగ్ హాల్లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్స్ గా గత 20 ఏళ్లుగా లోకల్ బాడీ మేనేజ్మెంట్ కు చెందిన శ్రీనివాసులు, నారాయణ గౌడ్ రామ్ సుభాష్ గౌడ్ పనిచేశారని ఎక్కడ కూడా ప్రభుత్వ ఉపాధ్యాయుడే అర్హుడని లేదని ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమల్లోకి వచ్చిన తర్వాత అందరూ ప్రభుత్వ ఉపాధ్యాయులు గానే పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో 8 జిల్లాలలో లోకల్ బాడీ టీచర్లే కోఆర్డినేటర్లుగా పనిచేస్తున్నారని, ఇరు మేనేజ్మెంట్లకు చెందిన ఏ ఉపాధ్యాయుడైన కోఆర్డినేటర్ గా పని చేయవచ్చని ప్రభుత్వ ఉత్తర్వులు తెలియజేస్తున్నాయని అన్నారు. జిల్లా విద్యా వ్యవస్థను సరైన దారిలో పనిచేసేటట్లు, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ స్వేచ్ఛాయితంగా పనిచేసుకునేటందుకు జిల్లాలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలు సహకరించాలని కోరారు. జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ వివాదానికి ముగింపు పలకాలని జిల్లా కలెక్టర్ డీఈవో లను అన్ని ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో కలిసి వివరించాలని తీర్మానించడం జరిగింది. స్పాట్ వెలివేషన్ లో స్పాట్ రేట్లను పెంచాలని మరియు స్పెషల్ అసిస్టెంట్లకు 500/- రూపాయలు ఇవ్వాలని, టిఏడీఏలు అందజేయాలని కోరుతూ స్పాట్ కేంద్రంలో 12వ తేదీన ఆందోళన నిర్వహించాలని తీర్మానించారు. రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు కె రవికుమార్, ఎన్ వెంకటేష్ (టీఎస్ యుటిఎఫ్), సుధాకర్ రెడ్డి, బుచ్చారెడ్డి (పి ఆర్ టి యు) సునీల్ బాబు నాయుడు (టి పి యు ఎస్), శ్యాం బాబు, రమాకాంత్ (టి పి ఆర్ టి యు), తాహేర్, నరసింహులు గౌడ్ (ఎస్ టి యు), సురేంద్రనాథ్, రాజగోపాల్ సింగ్ (ఎస్ ఎల్ టి ఏ), రవీందర్ గౌడ్, ప్రభాకర్ (డిటిఎఫ్) టి రాఘవేందర్, ధనుంజయ (బిసిటిఏ)బీ మహమూద్ (టి పి టి ఎఫ్)బీ పట్నం చె న్నయ్య (బిటిఎఫ్), శ్రీరాములు శ్రీనివాసులు (ఆర్ యు పి పి)బీ సతీష్ (టీఎస్ టి యు), హీరాలాల్, తారా సింగ్ (టి జి యు ఎస్)బీ జి రామ్ రెడ్డి, మురళి (టి ఆర్ టి ఎఫ్) గోపి శంకర్ (టి యు టి ఎఫ్) లతోపాటు పలు ఉపాధ్యాయులు సంఘాల నేతలు పాల్గొన్నారు.

# వినియోగంలోకి వచ్చిన జిల్లా పోలీసు సాయుధ దళ నూతన కార్యాలయ భవనం

## - ఎస్పీ ని ఘనంగా సన్మానించిన సాయుధ పోలీసులు



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్, చొరవతో నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిన జిల్లా పోలీసు సాయుధ దళ కార్యాలయ భవనం పని పూర్తి చేసుకొని వినియోగంలోకి వచ్చింది. నేపథ్యంలోకి వెళితే కొత్త జిల్లాలు ప్రారంభమైనప్పటి నుండి సాయుధ దళ కార్యాలయాన్ని వనపర్తి రెడ్డి సేవా సమితి సంఘ భవనంలో తాతకాలికంగా ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రతి నెల 88 వేలు అద్దె చెల్లించడంతో పాటు సాయుధ పోలీసులు విధులు నిర్వహించేందుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ కి తెలిసింది. కలెక్టర్ నిధులనుండి 10 లక్షల రూపాయలు మరియు పెబ్బేరు షుగర్ ఫ్యాక్టరీ 2లక్షల 50వేల రూపాయల సహకారంతో సాయుధ దళ కార్యాలయ నూతన భవనం యొక్క మిగతా నిర్మాణం పూర్తి చేయించారు. అత్యాధునిక హంగులతో ఆహ్లాదకరమైన వాతావరణంలో విశాలమైన నూతన భవనాన్ని అందుబాటులోకి తీసుకొచ్చి సాయుధ పోలీసు అధికారులకు,సిబ్బందికి కానుకగా ఏప్రిల్ నెల 4వ తేదీన తెలంగాణ రాష్ట్ర డిజిపి డా” జితేందర్ ఐపీఎస్ తో ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా గురువారం రోజు పోలీసు సాయిధ దళ కార్యాలయ అధికారులు, సిబ్బంది పోలీసు సాయిధ దళ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి ప్రత్యేక చొరవతో చూపిన జిల్లా ఎస్పీరావుల గిరిధర్ ఐపీఎస్ కి పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది, హోమ్ గార్డ్ సిబ్బంది, తమ సంతోషం వ్యక్తం చేస్తూ ఎస్పీని శాలువాతో సన్మానించారు. ఎస్పీ సన్మాన కార్యక్రమంలో జిల్లా పోలీసు సాయుధ దళ అదనపు ఎస్పి, వీరారెడ్డి, వనపర్తి జిల్లా ఇన్చార్జ్ అదనపు ఎస్పీ, ఉమామహేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 27న చలో వరంగల్ సభను విజయవంతం చేయండి

**- రాష్ట్రంలోనే ఎక్కువగా పేట కార్యకర్తలు తరలిరావాలి**

**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్ రాజేందర్ రెడ్డి**




**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** బీఆర్ఎస్ రాజతోత్సవ సభ సందర్భంగా గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో బి.ఆర్.ఎస్.పార్టీ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ రజతోత్సవ సభ ఈనెల 27వ తేదీన వరంగల్ లో జరిగే రజతోత్సవ సభ సందర్భంగా భారీ ఎత్తున తరలి రావాలని బహిరంగంగా సభకు జిల్లాలోని ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు నాయకులు భారీగా తరలి రావాలని బహిరంగ సభను సక్సెస్ చెయ్యాలని ఆయన కార్యకర్తలను, నాయకులను కోరారు. నారాయణపేట నియోజకవర్గం నుంచి రాష్ట్రంలోనే అత్యధికంగా కార్యకర్తలు హాజరు కావాలని, పార్టీ ఆదేశాలతో అన్ని కార్యక్రమాల్లో నారాయణ పేట నియోజకవర్గ కార్యకర్తలు అద్భుతంగా కష్టపడుతున్నారని రాష్ట్ర నాయకత్వం అభినందించారని అన్నారు. ఈనెల 27వ తేదీన అందరూ కార్యకర్తలు వరంగల్ కి తరలి రావాలని పిలుపునిచ్చారు. పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా వారియర్స్ పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎంపీడీవో



**కృష్ణ మేజర్‌న్యూస్ :** మండలం లోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో జాన య్య గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆనంతరం మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించి విద్యార్థులకు ఎంపీడీవో స్వయంగా భోజనం వడ్డించి విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేసి సంతృప్తి వ్యక్తంచేశారు. అంతకుముందు వంట గదుల్లో భద్రపరచిన బియ్యం, ఆహార పదార్థాలు వాటి నాణ్యతలతో పాటు పలు రికార్డు, రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రతను తప్పక పాటించి మెనూ ప్రకారం తాజా కూరగాయలతో మధ్యాహ్న భోజనాన్ని రుచిగా వండాలని వంట నిర్వాహకులకు సూచనలు, సలహాలు ఎంపీడీవో సూచించారు. మధ్యాహ్న భోజన సమయంలో ఉపాధ్యాయులు పర్యవేక్షణ చేయాలన్నారు. పౌష్టికాహారంతో కూడిన నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలన్నారు. ఆనంతరం నర్సరీని పరిశీలించి మొక్కలు ఎండిపోకుండా ఉండేందు కు ఎప్పటికప్పుడు నీటిని పారించాలని పంచాయతీ సెక్రటరీకి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు,ఉపాధ్యాయు బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త బిజెపి పార్టీని బలోపేతం చేయాలి

**- రాష్ట్ర కార్యవర్గ సభ్యు డు సబ్ రెడ్డి వెంకట్ రెడ్డి**



**గోపాలపేట మేజర్‌న్యూస్:** ప్రతి కార్యకర్త బిజెపి పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తల ఇండ్లపైన పార్టీ జెండా ఎగురవేయాలని తెలిపారు గురువారం మండల కేంద్రంలోని శ్రీ కోదండరామస్వామి ఆలయం దగ్గర బిజెపి పార్టీ కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి తిరుపతిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీ బలుపేతానికి కృషి చేయాలని ప్రతి బూతులలో బిజెపి పార్టీ జెండా ఎగురవేయాలని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు మండల కమిటీ ఎన్నుకోవడం జరిగిందని కమిటీని పూర్తి స్థాయిలో పేర్లు రాసి జిల్లా కమిటీకి పంపించినట్లు వివరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు నారాయణ మాజీ మండల అధ్యక్షుడు అరవింద్ రెడ్డి మోర్చా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డేమాన్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తాను

**- ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి**





**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** గత ఎన్నికలలో పెద్ద వడ్డేమాన్ గ్రామము నన్ను ఆదరించి పెద్ద ఎత్తున అండగా నిలబడ్డది వడ్డెమాను గ్రామానికి రుణపడి ఉంటా నా సొంత గ్రామంతో సమానంగా వడ్డేమాన్ గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు గురువారము చిన్న చింతకుంట మండలం పెద్ద వడ్డేమాన్ గ్రామంలో ఎమ్మెల్యే జిఎంఆర్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిర్వహించి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు మహిళలు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు . అనంతరం ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నికల్లో పెద్ద వడ్డేమాన్ గ్రామం నన్ను ఆదరించి, పెద్ద ఎత్తున అండగా నిలబడ్డది.. వడ్డేమాన్ గ్రామానికి రుణపడి ఉంటా. నా సొంత గ్రామంతో సమానంగా వడ్డేమాన్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తా ప్రధాన మంత్రి సొంత రాష్ట్రం గుజరాత్ తో సహా బీజేపీ అధికారంలో ఏ ఒక్క రాష్ట్రంలో కూడా సన్న బియ్యం ఇవ్వడం లేదన్నారు. దేశంలోనే రేషన్ ద్వారా పేదలకు సన్నబియ్యం ఇస్తున్న చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది. గత ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తి కట్టుకుంటూ...ఒక్కొక్కటిగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం. శ్రీమంతులే కాదు పేదలు కూడా సన్న బియ్యం తినాలన్నది ప్రజా ప్రభుత్వ ఆకాంక్ష. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 10 లక్షల ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 500 లకే గ్యాస్ సిలిండర్, 2 లక్షల రుణమాఫీ, వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ పథకాలను ఇప్పటికే ప్రారంభించాం. ఒక్క పెద్ద వడ్డేమాన్ గ్రామంలోనే రైతులకు 3కోట్ల 22లక్షల58803 రూపాయల రుణమాఫీ చేసాం. 248 కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 256 కుటుంబాలకు 500 లకే సబ్సిడీ సిలిండర్ ఇస్తున్నామన్నారు. 20 మంది రైతులకు 14 లక్షల 70 వేల రూపాయల వరి పంటకు సంబంధించిన బోనస్ చెల్లింపులు చేశాము, 1106 రైతులకు 1కోటి65 లక్షల రూపాయల రైతు భరోసా వారి అకౌంట్ లలో వేశాం, 147 కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నమని రైతులకు ఏక కాలంలో 21 వేల కోట్లతో 25 లక్షల మంది రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశామన్నారు బిఆర్ఎస్ పదేళ్లు చేయలేనిది ఒక్క సంవత్సరం లో చేసి చూపించాం ప్రభుత్వం ఏర్పడ 15 నెలల లోనే పెద్ద వడ్డేమాన్ గ్రామంలో 69 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేశాం, త్వరలో ఇల్లు లేని వారి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోతున్నము., గ్రామంలో ఇంటి జాగా లేనివారికి ప్రభుత్వ స్థలంలో ఇంటి స్థలం కేటాయిస్తం. గత ప్రభుత్వ 10 ఏళ్ల పాలనలో వడ్డేమాన్ లో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు గాని, ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదన్నారు అంతకుముందు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని, అనంతరం అనారోగ్యంతో ఉన్న పలువురిని ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లమర్రి నరేందర్ రెడ్డి దేవరకద్ర మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప ముచ్చింతల అప్పంపల్లి విండో చైర్మన్లు ఉమామహేశ్వర్ రెడ్డి సురేందర్ రెడ్డి తహసిల్దార్ కే ఎల్లన్న ఎల్లన్న ఎంపీడీవో సుధాకర్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు వట్టెం శివకుమార్ మాజీ సర్పంచ్ వెంకటేష్ అధ్యక్షులు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రంజిత్ రెడ్డి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి పోషణ పక్షంను విజయవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**




**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పోషకాహార ప్రాముఖ్యతపై ఈనెల 22 వరకు నిర్వహించనున్న పోషణా పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో జిల్లా పోషణా పక్షం గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోషణ పక్షం-2025 కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈ నెల 8 నుండి 22 వరకు మహిలాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో వివిధ శాఖల సమన్వయంతో అంగన్వాడి కేంద్రం, ప్రాజెక్ట్ ల పరిధిలో జిల్లా స్థాయిలో (4) రకాల ప్రతిపాదిత నేపథ్యాల(మొదటి 1000 రోజులపై దృష్టి, లబ్దిదారుల మాడ్యుల్ ను ప్రజాదరణ పెంపొందించడం, పిల్లలలో ఉభకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి) పైన వివిధ రకాలైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 3 ( నారాయణపేట, మక్తల్, మద్దూరు) ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఉన్న 704 అంగన్ వాడీ కేంద్రాలలో 6 సంవత్సరాల లోపు చిన్నారులతో పాటు, గర్భిణులు, బాలింతలలో పోషకాహార లోపంతో భాధపడుతున్న వారిని గుర్తించి అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారం ఇతర సేవలను పూర్తిగా వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ జయ, సిడిపిఓలు వెంకటమ్మ, సరోజిని, వెంకటేశ్వరమ్మ, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** రైతు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం నాడు నియోజకవర్గం పరిధిలోని హన్వాడ మండలం, నాయినోని పల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. రైతుల నుంచి సేకరించిన సన్న వడ్లను బియ్యంగా మార్చి రేషన్ షాపుల్లో తిరిగి ప్రజలకే పంచడం మాకు ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన చెప్పారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, నాయకులు టంకర కృష్ణయ్య యాదవ్, గండీడ్ నర్సింహులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అచ్చెన్న, వేంకటాద్రి, రామకృష్ణ, నాయకులు నవనీత, తిరుపతయ్య, కేశవులు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.


**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**మహబూబ్‌నగర్ జిల్లా :**
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్

**గద్వాల జిల్లా :**
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ

**నారాయణపేట జిల్లా :** ఊట్కూర్

**వనపర్తి జిల్లా :** వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం

**నాగర్‌కర్నూల్ జిల్లా :**
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

**8008622757**